తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దినపత్రిక

TELUGU DAILY NEWS PAPER

సంపుటి : 05 సంచిక : 19,ఆదివారం 06-09-2026 పేజీలు : 08

Published By : Hyderabad, RangaReddy, Sangarareddy, Medak Nalgonda, Warangal, Mahabubnagar, Karimnagar

సీట్లు పెరిగితే 117, ఇప్పుడున్నవే అయితే 90 గెలుస్తాం

- నకిరేకల్‌లో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ శ్రీకారం
- రూ.32 కోట్లతో నిర్మించిన 100 పడకల ఆస్పత్రిని ప్రారంభించిన సీఎం
- నకిరేకల్‌లోని రాజీవ్‌గాంధీ మినీ స్టేడియంలో బహిరంగ సభలో పాల్గొన్న రేవంత్

ఏ విషయంపైనైనా చర్చించేందుకు తాను సిద్ధమన్న సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీకి రావాలని బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌కు సవాల్ విసిరారు. నల్గొండ జిల్లా నకిరేకల్‌లో వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రిని ప్రారంభించిన అనంతరం, స్థానిక రాజీవ్‌గాంధీ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఏడాదిపాటు రాకపోతే తొలగిస్తామని, వెయ్యి రోజుల్లో కేసీఆర్‌కు రూ.22 కోట్లు ఖర్చయ్యిందని, ప్రభుత్వ సొమ్ము తీసుకొని అసెంబ్లీకి రావట్లేదని అన్నారు. ప్రజల సొమ్ము తిని ప్రజా సమస్యలు ప్రస్తావించరా? అని నిలదీశారు. బీఆర్‌ఎస్ అనే మొక్కను తెలంగాణలో మొలకెత్తనివ్వమని, సిరిసిల్ల, సిద్దిపేటలోనూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు. 'ఈ నెలఖరుకు వస్తా, సిరిసిల్లపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తా, వచ్చే నెలలో సిద్దిపేటకు వస్తా, కాస్కోండి కల్వకుంట్ల కుటుంబమా?, సీట్లు పెరిగితే 117 సీట్లు గెలుస్తాం, ఇప్పుడున్న సీట్లే ఉంటే 90 సీట్లు గెలుస్తాం' అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

భూములు దోచుకోవడానికే 22ఏ తీసుకువచ్చారు

- కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- కమీషన్ల కోసమే ప్రజల భూములను నిషేధిత జాబితాలో పెట్టారని ఆరోపణ
- 22ఏలో పెట్టిన పేదల భూములను తొలగించాలని డిమాండ్

భూములు దోచుకోవడానికే రాష్ట్ర ప్రభుత్వం 22ఏను తీసుకువచ్చిం దని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాదిరిగానే ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి సైతం భూములను అమ్ముతున్నారని మండిపడ్డారు. నిషేధిత భూసమస్యలపై ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద బీజేపీఎల్పీ మహాధర్నా చేపట్టింది. ఈ ధర్నాలో పాల్గొన్న కిషన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చి దోచుకుంటోందని విమర్శించారు. 22ఏ కింద తమ భూములు ఉన్నాయని చాలామందికి తెలియదన్నారు. రాష్ట్రాన్ని స్థిరాస్తి వ్యాపారంగా మార్చారని దుయ్యబట్టారు. వెంటనే నిషేధిత జాబితానుంచి భూములను తొలగించాలని డిమాండ్ చేశారు.

కమీషన్ల కోసమే నిషేధిత జాబితాలో పెట్టారు : అన్ని రకాల అనుమతులు ఉన్న భూములను 22ఏ జాబితాలో పెట్టారని కిషన్ రెడ్డి ఆరోపించారు.

మిగతా 2లో

నేపాల్ వరదలు- 11 రోజుల తర్వాత సజీవంగా మరో ఇద్దరు

- కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్
- మరో ఇద్దరిని కాపాడిన రెస్క్యూ సిబ్బంది
- సొరంగం నుంచి చైనా జాతీయుడిని సజీవంగా బయటకు
- మట్టిలో కూరుకుపోయిన నాలుగు అంతస్తుల భవనం నుంచి 60 ఏళ్ల మహిళను రక్షించిన సిబ్బంది

నేపాల్‌ను అతలాకుతలం చేసిన ఆకస్మిక వరదలు, కొండచరియల విరిగిపడటంతో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. విపత్తు సంభవించి 11 రోజులు గడిచినా, శిథిలాల కింద చిక్కుకున్న వారిని సజీవంగా బయటకు తీసేందుకు భద్రతా బలగాలు, అంతర్జాతీయ రెస్క్యూ బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఈ క్రమంలో శనివారం ఇద్దరిని సజీవంగా రక్షించడం ఆశలు రేకెత్తించింది. ఒక విదేశీయుడిని అపర్ త్రిశూలీ-1 జలవిద్యుత్ ప్రాజెక్టు సొరంగం నుంచి బయటకు తీసుకురాగా, మరో మహిళను నువాకోట్ జిల్లా బిదూర్‌లో కాపాడారు. మరోవైపు వరదల్లో ఇప్పటివరకూ మృతి చెందిన వారి సంఖ్య 1,344కు చేరింది.

భోటేకోశీ వరదల ప్రభావంతో తీవ్రంగా దెబ్బతిన్న అపర్ త్రిశూలీ-1 ప్రాజెక్టు సొరంగంలో చిక్కుకున్న ఓ విదేశీయుడిని నేపాల్ సైన్యం సజీవంగా బయటకు తీసింది. రెస్క్యూ అనంతరం అతడిని హెలికాప్టర్ వద్దకు తరలించి వైద్య సిబ్బంది ప్రాథమిక పరీక్షలు నిర్వహించారు. అతడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. ఇదే సమయంలో నువాకోట్ పట్టణంలో.., ధ్వంసమైన ఒక ఇంటి నుంచి చండికా శ్రేష్ట అనే 64ఏళ్ల వృద్ధురాలిని సహాయ సిబ్బంది ప్రాణాలతో బయటకు తీశారు. మెరుగైన వైద్యం కోసం ఆమెను హెలికాప్టర్‌లో కాఠ్‌మాండ్ తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అత్యంత దయనీయ స్థితిలో ఉన్న వృద్ధురాలిని దుప్పటిలో చుట్టి ఇంటి నుంచి బయటకు మోసుకెళ్తున్న దృశ్యాలను

మిగతా 2లో

2లో

మీడియా రంగం విశ్వసనీయత కోల్పోతోంది'

- మీడియా రంగంలో విశ్వసనీయత సంక్షోభం సమస్య మరింత తీవ్రమైందని నితిన్ గడ్కరీ వ్యాఖ్యలు
- ప్రజాస్వామ్య పురోగతికి స్వతంత్ర మీడియా ఎంతో ముఖ్యమని కామెంట్స్
- ప్రజలు, సమాజం కోసం పనిచేస్తే క్రెడిబిలిటీ తిరిగి సాధించొచ్చని సూచనలు

'విద్యార్థుల్లో డ్రగ్స్, స్క్రీన్ టైం విషయంలో అప్రమత్తంగా ఉండాలి'

- ఉపాధ్యాయులకు ప్రధాని మోదీ సూచన

- విద్యార్థుల్లో మాదకద్రవ్యాల వినియోగంపై ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని ప్రధాని సూచన
- పిల్లలు మొబైల్ ఫోన్లకు బానిస కాకుండా క్రీడల వైపు మళ్లించాలని పిలుపు

విద్యార్థుల్లో పెరుగుతున్న మాదకద్రవ్యాల వినియోగం, అధిక స్క్రీన్ టైమ్‌పై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. పిల్లలను కేవలం చదువులోనే కాకుండా వారి ప్రవర్తన, రోజు వారీ జీవితం, ఆసక్తులు, అలవాట్ల పరంగా కూడా గమనించాలని చెప్పారు. క్రీడలు, శారీరక ఆటలు, సృజనాత్మక కార్యక్రమాల ద్వారా పిల్లలను మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని

మిగతా 2లో

2లో

పాక్‌కు షాక్- సింధు నదిపై రాక్ చెక్‌డ్యామ్ నిర్మాణం

- లద్దాఖ్‌లో సింధు నదిపై తొలి రాక్ చెక్‌డ్యామ్
- సిమెంట్ లేకుండానే సహజ రాళ్లతో నిర్మాణం
- దాదాపు 10 అడుగులు పెరిగిన నదీ నీటిమట్టం
- లేహ్, కార్గిల్‌లో మరో 36 ప్రాజెక్టులకు ప్రతిపాదనలు

కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి: పొన్నం ప్రభాకర్ డిమాండ్

2లో

- వెయ్యి రోజులుగా సభకు రాకుండా జీతం తీసుకుంటున్నారని ఆరోపణ
- కేసీఆర్ వైఖరికి నిరసనగా 6న ఇందిరా పార్క్ వద్ద కాంగ్రెస్ మహా ధర్నా
- ధర్నాలో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనను వివరిస్తామన్న మంత్రులు
- సన్నాహక సమావేశంలో పాల్గొన్న మంత్రులు పొన్నం, శ్రీధర్ బాబు

2లో

లక్కీ లాటరీ సీఎం రేవంత్‌ను కూల్చే రోజులు త్వరలోనే ఉన్నాయి: కేటీఆర్

- రేవంత్ ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ అన్న కేటీఆర్
- 420 మోసాలకు గాను రేవంత్ 420 సార్లు రాజీనామా చేయాలని డిమాండ్
- మంత్రులు కమీషన్ల కోసం కొట్టుకుంటున్నారని ఆరోపణ

'జాతీయ ప్రయోజనాలే మాకు ముఖ్యం'- రష్యా చమురు కొనుగోళ్లపై భారత్

2లో

- రష్యా చమురు దిగుమతులపై విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కీలక కామెంట్స్
- వాతావరణ మార్పులు అందరి ముందున్న ఉమ్మడి సవాల్ పేర్కొన్న ఎంఈఏ
- పోలాండ్ పర్యటనలో జైశంకర్ పర్యటన, ద్వైపాక్షిక చర్చలు

ఉపాధ్యాయుల కంటతడి ఏ దేశానికి, ఏ రాష్ట్రానికి మంచిది కాదు

2లో

సీట్లు పెరిగితే 117, ఇప్పుడున్నవే అయితే 90 గెలుస్తాం

బావ, బామ్మర్ది ఏడుస్తున్నారు.. ప్రజాపాలన పోవాలి పాపాల భైరవుడు రావాలి అని వాళ్లు కోరుకుంటున్నారని, తమ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. మీ హయాంలో ఒకేసారి మూడు ఎమ్మెల్సీ పదవులను ఇచ్చామని, కేసీఆర్ సీఎం అయితే వాళ్ల కుటుంబసభ్యులకు పదవులు ఇచ్చారని, తమ ప్రభుత్వంలో ఉద్యమకారుల పిల్లలకు పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. అందరిలాగానే బీఆర్ఎస్ కార్యకర్తలకూ రేషన్‌కార్డులు, సన్నబియ్యం ఇస్తున్నామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తల ఇళ్లలో ఉచిత కరెంట్ వస్తోందంటే మా ప్రభుత్వం కృషి కాదా అని సీఎం ప్రశ్నించారు. మేం ఇచ్చిన రైతుభరోసా నిధులను ఎవరైనా బీఆర్ఎస్ కార్యకర్తలు వద్దన్నారా అని అడిగారు. సంపాదన పోయిందని బావ, బామ్మర్ది ఏడుస్తున్నారని ఎద్దేవా చేశారు.

"నాకు చదువు లేదని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. చదువు లేకపోయినా నాకు సంస్కారం ఉంది. నాకు సంస్కారం ఉంది కాబట్టే మీరు రోడ్లపై తిరుగుతున్నారు. నాకు సంస్కారం ఉంది కాబట్టే కొండా సురేఖ, సీతక్కతో రాఖీ కట్టించుకున్నా. ఎక్కడ ఆస్తి ఇవ్వాల్సి వస్తుందోనని మీరు చెల్లెని బయటకు గెంటేశారు. చెల్లెని బయటకు గెంటేసిన వ్యక్తి ఆడబిడ్డల గురించి ఆలోచిస్తారా?. నాలుగు ఇంగ్లీష్ ముక్కలు వస్తే సరిపోదు. ఆడబిడ్డను చూసుకోవాలి. నీ సంస్కారం ఏంటో నా సంస్కారం ఏంటో అసెంబ్లీకి రా చూసుకుందాం. నేను మంచిగా ఉంటే మీరు ఏదో అనుకుంటున్నారు. బందిపోట్లలా తెలంగాణను దోచుకున్నారు"

రూ.36 వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేశాం.. వచ్చే ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందన్న రేవంత్ రెడ్డి నకిరేకల్ గడ్డా కాంగ్రెస్ అడ్డా అని వేముల వీరేశం నిరూపించారని తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధికి అండగా ఉండాలని వీరేశం కోరారని అన్నారు. గత ప్రభుత్వం అమలుచేసిన ఏ పథకాన్ని అయినా రద్దు చేశామా అని అడిగారు. మీరు ఇచ్చిన పథకాలను మరింత మెరుగ్గా ఇస్తున్నామని, బీఆర్ఎస్ ప్రభుత్వం వల్ల రైతులు అనేక రకాలుగా మోసపోయారని, చివరి విడత రైతుభరోసా నిధులు వేయకుండానే గద్దె దిగిపోయారని పేర్కొన్నారు. మీరు ఎగవేసిన రైతుభరోసా రూ.36 వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేశామని, రాష్ట్రాన్ని అన్ని రకాలుగా ముంచి గద్దె దిగిపోయారని, వడ్ల కొనుగోలు, రైతుభరోసా, వడ్లకు బోనస్, ఉచిత కరెంట్ ఇస్తున్నామని వెల్లడించారు.

నీ సంస్కారం ఏంటో నా సంస్కారం ఏంటో అసెంబ్లీకి రా చూసుకుందాం : సీఎం రేవంత్ రెడ్డి

"మీకు ధైర్యం ఉంటే అసెంబ్లీకి రండి. అన్నీ చర్చిద్దాం. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కోసం రూ.11 వేల కోట్లు ఇచ్చాం. ఇవాళ కోటి మంది మహిళలు బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారు. మహిళలకు ఉచిత బస్సు ఇవ్వడం చూసి కొందరు తట్టుకోలేకపోతు న్నారు. మహిళలకు ఉచిత బస్సు రద్దు చేయాలంటూ ఆటో డ్రైవర్లను రెచ్చగొడుతున్నారు. సమస్యలు ఏంటో చెప్పాలని ఆటో డ్రైవర్లతో మాట్లాడుతున్నారు. వీలైన ప్రతిచోటా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. కేసీఆర్ ఎప్పుడైనా మహిళల బాగు గురించి ఆలోచించారా?. మహిళలకు పెట్రోల్ బంకులు, సోలార్ నిర్వహణ అప్పగించాం. నిరుద్యోగ యువత ఉసురు పోసుకుని ఇవాళ ఫామ్‌హౌస్‌కే పరిమితం అయ్యారు. పిల్లి శాపాలకు ఉట్లు తెగవని కేసీఆర్ గుర్తుపెట్టుకోవాలి"

అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం

నల్గొండ జిల్లా నకిరేకల్‌లో రూ.32 కోట్లతో నిర్మించిన 100 పడకల ఆస్పత్రిని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి ఆస్పత్రి మొత్తం తిరిగి పరిశీలించారు. ఆస్పత్రిలో అందించబోయే సేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. నకిరేకల్‌లో పలు అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం చుట్టారు. రూ.345 కోట్లతో 12 రకాల అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం చుట్టారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, సమీకృత మండల కార్యాలయాల సముదాయ నిర్మాణాలకు సీఎం శంకుస్థాపన చేశారు. హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు టీసీఎస్ అనుబంధ సంస్థ హైపర్ వాల్ట్ ప్రకటించింది. అందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సచివాలయంలో టీసీఎస్ హైపర్ వాల్ట్ ప్రతినిధుల బృందం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో శనివారం సమావేశమైంది. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతోపాటు మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. టీసీఎస్ సీఈఓ కె.కృతివాసన్, సీవోవో ఆర్తి సుబ్రమణియన్, హైపర్ వాల్ట్ ప్రెసిడెంట్ వి.రాజన్న, హైపర్ వాల్ట్ సీఈఓ, ఎండీ దీపేష్ నందా సమావేశంలో పాల్గొన్నారు. అమెరికా నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓపెన్ ఏఐ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ఉదయ్ రుద్రరాజు సమావేశంలో పాల్గొన్నారు.

భూములు దోచుకోవడానికే 22ఏ తీసుకువచ్చారు

రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం భూములు అమ్మడమేనని విమర్శించారు. భూములు అమ్మకపోతే ప్రభుత్వం నడవలేని పరిస్థితి ఉందన్నారు. వక్ఫ్ ఆస్తులు తప్ప అన్ని భూములపై సీఎం రేవంత్ రెడ్డి కన్నేశారని ఆరోపించారు. రాష్ట్రాన్ని ఆర్ఆర్ రియల్ ఎస్టేట్ సంస్థగా మార్చారని కిషన్ రెడ్డి దుయ్యబట్టారు. ఉద్యోగాలకు జీతాలు, రిటైర్ మెంట్ బెనిఫిట్స్ ఇవ్వలేని పరిస్థితికి తెచ్చారన్నారు. 60 లక్షల ఎకరాలకు పైగా భూమిని 22ఏలో పెట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు."కాంగ్రెస్‌నాయకులను, అధికారులను హెచ్చరిస్తున్నా. మీరు దోచుకున్న ప్రతి రూపాయి వసూలు చేసి ప్రజలకు పంచుతాం. బీఆర్ఎస్ లాగే కాంగ్రెస్ కూడా 30 శాతం కమీషన్ అడుగుతోంది. కమీషన్ల కోసమే ప్రజల భూములను నిషేధిత జాబితాలో పెట్టారు. దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీ హక్కులు, అధికారా న్ని తొలగించారు. రానున్న రోజుల్లో 22ఏ మీద ఇంటింటికి వెళ్లాలి. 22ఏపై రేవంత్ ప్రభుత్వంపై పోరాటం చేయాలి. 22ఏలో పెట్టిన పేదల భూములను తొలగించాలి. అధికారులు కూడా కాంగ్రెస్ పార్టీకి కొమ్ముకాస్తూ 22ఏలో పేదల భూములను పెట్టారు. ప్రజల కష్టాలు కాంగ్రెస్ పార్టీకి, రాహుల్‌గాంధీ, రేవంత్‌కు అర్థం కావు. అన్యాయం జరిగిన ప్రతిసారి ప్రజల తరపున బీజేపీ పోరాటం చేస్తుంది"

నిషేధిత జాబితా నుంచి తక్షణమే తొలగించాలి : భూ సంస్కరణల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి తీసుకొచ్చి లక్షలాది మందిని ఇబ్బందులకు గురిచేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మండిపడ్డారు. నిషేధిత జాబితాలో నుంచి భూమి తీసేయా లంటే 30 శాతం కమిషన్ అడుగుతున్నారని ఆరోపించారు. 22ఏ ద్వారా రైతుల భూములు జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లోని ఇళ్లు నిషే ధిత జాబితాలో చేర్చారని దీనిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ కుటుంబం, కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి బ్రదర్స్ దోచుకు ంటున్నారని విమర్శించారు. 22ఏ నిషేధిత జాబితాలో చేర్చిన భూములను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిప క్షంలో బీజేపీ పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీపైన ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందని తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

మీడియా రంగం విశ్వసనీయత కోల్పోతోంది

ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. అయితే ప్రస్తుతం విశ్వసనీయత సంక్షోభం మీడియా రంగం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్యగా మారిందని వ్యాఖ్యానించారు. అన్ని రంగాల్లోనూ క్రెడిబిలిటీ తగ్గుతున్నప్పటికీ, మీడియా రంగంలోనే ఈ సమస్య మరింత తీవ్రంగా కనిపిస్తోందని స్పష్టం చేశారు.

నాగ్‌పూర్‌లో జరిగి న ఐఐఎం నాగ్‌పూర్ మీడియా కాన్‌క్లేవ్ 2026లో 'మీడియా, లీడర్‌షిప్ అండ్ ది న్యూ వరల్డ్ ఆర్డర్' అనే థీమ్‌తో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన గడ్కరీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా చీఫ్ ఎగ్జిక్యూ టివ్ ఆఫీసర్, ఎడిటర్ ఇన్ చీఫ్ విజయ్ జోషి, బిజినెస్ స్టాండర్డ్ ఎడిటోరియల్ డైరెక్టర్ ఏకే భట్టాచార్య, బ్లిట్జ్ ఇండియా మీడియా గ్రూప్ ఛైర్మన్, ఎడిటర్ ఇన్ చీఫ్ దీపక్ ద్వివేది తదితరులు హాజరయ్యారు.

ప్రజాస్వామ్యానికి మీడియా, న్యాయవ్యవస్థ కీలకం

భారత్ ప్రజాస్వామ్యానికి తల్లి లాంటిదని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని గడ్కరీ అన్నారు. ప్రజాస్వామ్యంలో మంచి మార్పు రావాలంటే దాని కీలక వ్యవస్థలు సమర్థంగా పనిచేయాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్యంలోని నాలుగు స్తంభాలైన శాసన వ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయవ్యవస్థ, మీడియా తమ బాధ్యతల్ని చక్కగా నిర్వర్తించాలి. ప్రజాస్వామ్యం పురోగతికి, అభివృద్ధికి స్వతంత్ర, నిష్పక్షపాత న్యాయవ్యవస్థతో పాటు స్వతంత్ర మీడియా కూడా అవసరమని అప్పుడే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని గడ్కరీ పేర్కొన్నారు.

రాజకీయాల్లో భిన్నాభిప్రాయాలు సహజమే

ప్రజాస్వామ్యానికి రాజకీయాలు, రాజకీయ పార్టీలు అతిపెద్ద బలమని కేంద్ర మంత్రి తెలిపారు. అయితే రాజకీయాల్లో అభిప్రాయ భేదాలు, సిద్ధాంతపరమైన విభేదాలు ఉండటం సహజమేనని గడ్కరీ చెప్పారు. 'ఒక వ్యక్తి లేదా పార్టీ తాను నమ్మిన సిద్ధాంతం పట్ల నిబద్ధతతో ఉండాలి. ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి సామాజిక, ఆర్థిక, విద్య సహా పలు అంశాలపై ప్రజల్లో అవగాహన పెంచడం కూడా అవసరమే. ప్రజలకు ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన ఉండటంతో పాటు వాటి పట్ల నిబద్ధత కలిగి ఉండటం కూడా చాలా ముఖ్యం' అని గడ్కరీ స్పష్టం చేశారు.

మీడియా క్రెడిబిలిటీనే బాగా పడిపోయింది

21వ శతాబ్దంలో ఏ రంగానికైనా విశ్వసనీయత, మంచి పేరు (గుడ్‌విల్), నిజాయతీనే అతిపెద్ద పెట్టుబడులు అని గడ్కరీ పేర్కొన్నారు. అన్ని రంగాల్లో క్రెడిబిలిటీ కొంత తగ్గిందని, కానీ మీడియాలో మాత్రం విశ్వసనీయత చాలా ఎక్కువగా పడిపోయిందని ఆయన వ్యాఖ్యానించారు. అయితే ఇక్కడ అన్ని మీడియా సంస్థలు తమ విశ్వసనీయత కోల్పోయాయని తాను చెప్పట్లేదని స్పష్టం చేశారు. మీడియా తన విశ్వసనీయతను తిరిగి ఎలా సాధించాలనే దానిపై ఆలోచించాల్సిన అవసరం ఉందని గడ్కరీ సూచించారు.

గతంలో కొన్ని పత్రికలు సహా మీడియా సంస్థలు ఎన్నికల్లో ఎవరు గెలుస్తారో తామే నిర్ణయించగలమన్న స్థాయిలో మాట్లాడేవని గడ్కరీ తన అనుభవాలను గుర్తు చేసుకున్నారు. అయితే సోషల్ మీడియా రాకతో పరిస్థితి పూర్తిగా మారిపోయిందని అన్నారు.

మీడియాతో పాటు రాజకీయాల్లో కూడా విశ్వసనీయత సంక్షోభం ఉందని పేర్కొన్న గడ్కరీ, అన్ని రంగాల్లోనూ సమస్య ఉన్నప్పటికీ మీడియా రంగంలో క్రెడిబిలిటీ సంక్షోభమే అతిపెద్ద సమస్య అని అభిప్రాయపడ్డారు. అందుకే దీనిని తిరిగి తెచ్చుకునేందుకు జర్నలిస్టులు ప్రజలు, సమాజం, దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వార్తలు రాయాలని గడ్కరీ సూచించారు.

జర్నలిజంలో నాణ్యతతో పాటు వృత్తి విలువలను కాపాడుకోవాలని అన్నారు. రాబోయే రోజుల్లో తమ విశ్వసనీయతను కాపాడుకుంటూ, వృత్తి ప్రాథమిక విలువలను గౌరవించే మీడియా సంస్థలు, జర్నలిస్టులే నిలదొక్కుకుంటారని గడ్కరీ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం, సామాజిక న్యాయం, జాతీయ ప్రయోజనాలను కాపాడటం, ప్రజలకు వాస్తవ సమాచారం చేరవేయడం వంటి అంశాలపై మీడియా దృష్టి పెట్టాలని సూచిం చారు. ఇవన్నీ భారత్‌ను విశ్వగురుగా ఎదిగేందుకు దోహదపడతా యని గడ్కరీ ఆశాభావం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో మాట్లాడిన ఐఐఎం నాగ్‌పూర్ డైరెక్టర్ డాక్టర్ భీమరాయ మెట్రి- దేశ అభివృద్ధిలో నేటి యువత కీలక పాత్ర పోషించనుందని అన్నారు.

నేపాల్ వరదలు- 11 రోజుల తర్వాత సజీవంగా మరో ఇద్దరు

నేపాల్ సైన్యం సామాజిక మాధ్యమాల్లో పంచుకుంది. ఇప్పటికే శు క్రవారం త్రిశూలీ-3ఏ జలవిద్యుత్ ప్రాజెక్టు సొరంగం నుంచి ఇద్దరు నేపాలీలను సజీవంగా బయటకు వచ్చారు.

మృతదేహాలను గుర్తించేందుకు ఐచీరా పరీక్షలు

వరదల్లో కొట్టుకుపోయిన మృతదేహాలు ఎక్కువగా నీటిలో ఎక్కువ కాలం ఉండటం, బురద, శిథిలాల కింద చిక్కుకోవడంతో తీవ్రంగా దెబ్బతిన్నాయి. కొన్ని మృతదేహాలు పూర్తిగా లభించకపోవడంతో మృతుల గుర్తింపు అధికారులకు పెద్ద సవాలుగా మారింది. ఇప్పటివరకు అవసరమైన ప్రక్రియలు, డీఎన్ఏ నమూనాల సేకరణ పూర్తయ్యాక 1,030 మృతదేహాలను తాత్కాలికంగా ఖననం చేశారు. అయితే గుర్తింపు పూర్తైన 96 మృతదేహాలను మాత్రమే కుటుంబాలకు అప్పగించారు. మృతుల గుర్తింపులో డీఎన్ఏ పరీక్షలు కీలకంగా మారాయి. ఇందుకోసం మృతదేహాల నుంచి సేకరించిన నమూనాలను కుటుంబ సభ్యుల జీవ నమూనాలతో సరిపోల్చాల్సి ఉంటుంది. నువాకోట్‌లోని తాత్కాలిక ఫీల్డ్ ఆసుపత్రిలో డీఎన్ఏ నమూనాల సేకరణ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేశారు.

20 హెలికాప్టర్లతో సహాయక చర్యలు

నేపాల్ సైన్యం సుమారు 20 హెలికాప్టర్లను సహాయక చర్యలకు వినియోగిస్తోంది. నువాకోట్, రసువా జిల్లాల్లో గాలింపు, రక్షణ, సహాయక సామగ్రి పంపిణీ నిరంతరం కొనసాగుతోంది. ప్రతికూల వాతావరణం, ప్రమాదకరమైన పర్వత ప్రాంతాలు, వరదలకు దెబ్బతిన్న హెలిప్యాడ్‌ల కొరత ఉన్నప్పటికీ హెలికాప్టర్లు సహాయక చర్యలు నిర్వహిస్తున్నాయి. నువాకోట్‌లో ఉప్పొంగిన టాడీ నదిపై తాత్కాలిక తాడు వంతెన నిర్మించేందుకు సైనిక ఇంజినీరింగ్ బృందాలు పనిచేస్తున్నాయి. రహదారి సంబంధాలు తెగిపోయిన ప్రాంతాలకు భూసంబంధిత రవాణాను పునరుద్ధరించడమే లక్ష్యంగా ఈ పనులు సాగుతున్నాయి.

పాక్‌కు షాక్- సింధు నదిపై రాక్ చెక్‌డ్యామ్ నిర్మాణం

చల్లటి ఎడారిగా పేరున్న లద్దాఖ్ నేలపై నీరు అంటే కేవలం జీవనాధారం కాదు. అది భవిష్యత్తు. మంచుతో కప్పుకున్న పర్వతాలు, కఠినమైన వాతావరణం మధ్య సింధు నది మాత్రం ఈ ప్రాంతానికి జీవనాడిలా ప్రవహిస్తోంది. అయితే నది ఉన్నంత మాత్రాన దాని నీరు రైతుల పొలాలకు చేరడం లేదు. పుష్కలంగా నీరు అందుబాటులో ఉన్నా, దాన్ని నిల్వ చేసి, అవసరమైన చోటుకు మళ్లించే వ్యవస్థ లేకపోవడమే ప్రధాన సమస్య. ఇప్పుడు వ్యవసాయానికి నీటి కొరతను తగ్గించే దిశగా కీలక ముందడుగు పడింది. సింధు నదిపై ఉప్షీ ప్రాంతంలో భారత్ రాక్ చెక్‌డ్యామ్‌ను నిర్మించింది. కేంద్ర పాలిత ప్రాంతమైన లద్దాఖ్‌లో సింధు నదిపై ఈ తరహా నిర్మాణం చేపట్టడం ఇదే తొలిసారి. సిమెంట్‌ను ఉపయోగించకుండా సహజంగా లభించే భారీ రాళ్లు, బండరాళ్లను అమర్చి నిర్మించిన ఈ చెక్‌డ్యామ్ వల్ల నదిలో నీటిమట్టం దాదాపు 10 అడుగుల మేర పెరిగింది. దీంతో సమీపంలోని వ్యవసాయ భూములకు నీటిని మళ్లించడం సులభమైంది.

నదీ ప్రవహిస్తున్నా నీటి ఇబ్బందులు?.. లద్దాఖ్‌లో వ్యవసాయం ప్రకృతితో నిరంతం పోరాటం లాంటిది. చలి, పొడి వాతావరణం, పరిమిత సాగుభూమి వీటిన్నింటికీ తోడు నీటి లభ్యత మరో సవాలు. ముఖ్యంగా వసంకాలంలో విత్తనాలు వేసే సమయంలో రైతులకు సాగునీటి అవసరం ఎక్కువగా ఉంటుంది. అయితే ఆ సమయంలో సింధు నదిలో నీటి ప్రహవాం, నదీగర్భం స్థాయి కారణంగా పొలాలకు నీటని పంపింగ్ చేయడం అనేక ప్రాంతాల్లో కష్టంగా మారుతోంది. ముఖ్యంగా నది లోతైన, ఇరుకైన లోయల గుండా ప్రవహించే ప్రాంతాల్లో ఈ సమస్య మరింత తీవ్రం గా ఉంటుంది. నదిలో నీరు ఉన్నప్పటపికీ దాన్ని వ్యవసాయ భూము లకు మళ్లించేందుకు అవసరమైన స్థాయిలో నీటిమట్టం లేకపోవడం రైతులకు ఇబ్బందిగా మారుతోంది. ఉప్షీ వద్ద నిర్మించిన చెక్‌డ్యామ్ ఈ సమస్యను కొంతవరకు అధిగమించేలా రూపొందించారు.

4 కోట్ల లీటర్ల నీటి నిల్వ.. భారీ రాళ్లు, బండరాళ్లను ఒక క్రమంలో అమపర్చి ఈ చెక్ డ్యామ్‌ను నిర్మించారు. దీని వల్ల సింధు నదీలో నీటమట్టం దాదాపు 10 అడుగుల పెరిగింది. ఇక ఈ చెక్‌డ్యామ్ వెనక సుమారు 4 కోట్ల లీటర్ల నీటిని నిల్వ చేసే అవకాశం ఉంది. ఇలా నిల్వ చేసిన నీటిని ఇగూ ఫే సాగునీటి కాలువ ద్వారా పొలాలకు తరలిస్తున్నారు. ఫలితంగా ఇప్పటివరకు నీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొన్న గ్రామాలకు మరింత స్థిరమైన సాగునీటి వనరు అందుబాటులోకి రానుంది. లద్దాఖ్ వంటి చల్లని, పొడి ప్రాంతంలో ప్రతి నీటి బొట్టును సమర్థంగా వినియోగించుకోవడం కీలకం. నదిలో ప్రవహించే నీటిని పూర్తిగా అడ్డుకోకుండా దాని స్థాయిని పెంచి అవసరమైన ప్రాంతాలకు మళ్లించేలా చెక్‌డ్యామ్ నిర్మాణాన్ని చేపట్టారు. తక్కువ వ్యయంతో స్థానికంగా లభించే సహజ వనరులను ఉపయోగించడం ఈ ప్రాజెక్టు ప్రత్యేకతగా నిలుస్తోంది.

చెక్‌డ్యామ్ ఎందుకంత ప్రత్యేకం

ఉప్షీ ప్రాజెక్టు కేవలం రాళ్లతోనే నిర్మించడం ప్రత్యేకంగా నిలుస్తోంది. నిర్మాణంలో సిమెంట్‌ను ఉపయోగించలేదు. స్థానికంగా లభించే సహజ రాళ్లనే ప్రధానంగా వినియోగించారు.

ఇలాంటి విధానం వల్ల నిర్మాణ వ్యయం తగ్గే అవకాశం ఉండటమే కాకుండా, స్థానిక భౌగోళిక పరిస్థితులకు అనుగణంగా ప్రాజెక్టులను రూపొందించవచ్చు. అయితే ప్రతి ప్రాంతంలో ఇదే నమూనా పనిచేస్తందని భావించడం సరికాదు. నదీ ప్రవాహం, భూభాగ స్వభావం, పర్యావరణ ప్రభావాలను అంచనా వేసిన తర్వాతే ఇలాంటి నిర్మాణాలను విస్తరించాలి.

ఉపాధ్యాయుల కంటతడి ఏ దేశానికి, ఏ రాష్ట్రానికి మంచిది కాదు

- ఉపాధ్యాయ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన బండి సంజయ్
- ఉపాధ్యాయులు అర్ధాకలితో అలమటిస్తున్నారని ఆవేదన
- ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్

ఉపాధ్యాయుల కన్నీళ్లతో ఏ దేశం కానీ, రాష్ట్రం కానీ బాగుపడదని, ఈ పచ్చి నిజాన్ని కాంగ్రెస్ పాలకులు తక్షణమే గ్రహించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ అర్ధాకలితో అలమటిస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న గురువులందరికీ శుభాకాంక్షలు తెలిపుతున్నానని అన్నారు. రాష్ట్రంలో పీఆర్సీ అమలు కాకపోయినా, డీఏలు ఇవ్వకపోయినా ఓర్పుతో ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారని కొనియాడారు. బడినే సర్వస్వంగా భావించి కొవ్వొత్తిలా కరిగిన రిటైర్డ్ టీచర్లు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాక మలిసంధ్యలో ఆఫీసుల చుట్టూ కాళ్లకు చెప్పులరిగేలా తిరగడం అత్యంత విచారకరమన్నారు. స్వయంగా ముఖ్యమంత్రే విద్యాశాఖ మంత్రిగా వ్యవహరిస్తున్నప్పటికీ ఉపాధ్యాయుల కనీస సమస్యలు కూడా పరిష్కారానికి నోచుకోకపోవడం శోచనీయమని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా గురువులకు ఉచిత హామీల పాఠాలు చెప్పడం మానేసి, వారి సమస్యలను పరిష్కరించడం అనే ప్రాథమిక పాఠాన్ని నేర్చుకోవాలని ఎద్దేవా చేశారు. టీచర్స్ డే రోజైనా ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు, సమస్యల పరిష్కారంపై స్పష్టమైన హామీ ఇవ్వడమే ఆ ఉపాధ్యాయ లోకానికి ఇచ్చే నిజమైన గౌరవమని బండి సంజయ్ స్పష్టం చేశారు.

'విద్యార్థుల్లో డ్రగ్స్, స్క్రీన్ టైం విషయంలో అప్రమత్తంగా ఉండాలి'- ఉపాధ్యాయులకు ప్రధాని మోదీ సూచన

సూచించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జాతీయ అవార్డులకు ఎంపికైన ఉపాధ్యా యులతో ప్రధాని మోదీ శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పిల్లల భవిష్యత్తు, విద్యా విధానం, డ్రగ్స్, స్క్రీన్ టైమ్ వంటి అంశాలపై వారితో చర్చించారు. ఈ భేటీకి సంబంధించిన వీడియోను శనివారం విడుదల చేశారు. "ఉపాధ్యాయులు పుస్తకాలు, సిలబస్‌కే పరిమితం కాకుండా విద్యార్థుల జీవితాల్లో భాగం కావాలి. పిల్లల్లో సహజంగా ఉండే ఆసక్తి, తెలుసుకోవాలనే కుతూహ లాన్ని గుర్తించి దాన్ని సరైన దిశలో మళ్లించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది. పిల్లల బాల్యాన్ని కోల్పోకుండా చూడటం ఉపాధ్యాయులు చేయగలిగే అతిపెద్ద సేవ. తరగతి గదిలో పాఠాలను మరింత ఆసక్తికరంగా మార్చేందుకు సృజనాత్మక పద్ధతులను అనుసరించాలి. విద్యార్థుల అకడమిక్ పనితీరును మాత్రమే ప్రామాణికంగా తీసుకోకూడదు. పిల్లల ప్రవర్తనలో ఏవైనా అసాధారణ మార్పులు కనిపిస్తున్నాయా? వారి రోజువారీ జీవితం ఎలా ఉంది? అనే విషయాలను ఉపాధ్యాయు లు నిశితంగా గమనించాలి. గతంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థలో పిల్లలపై తల్లిదండ్రులతో పాటు ఇతర కుటుంబసభ్యుల పర్యవేక్షణ కూడా ఉండేది. ప్రస్తుతం ఉమ్మడి కుటుంబాలు తగ్గిపోతున్న నేపథ్యంలో విద్యార్థుల జీవితాల్లో ఉపాధ్యాయుల పాత్ర మరింత పెరిగింది."

డ్రగ్స్‌పై అప్రమత్తంగా ఉండాలి.. కొన్ని పెద్ద నగరాలు, విశ్వవిద్యాలయాల్లో మాదకద్రవ్యాల సమస్యను గుర్తించడం కష్టంగా మారుతోందని మోదీ అన్నారు. ఎవరు ఎవరికి ఏం ఇస్తున్నారో తెలుసుకోవడం కూడా కష్టమైన పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధ్యాయులే డ్రగ్స్ దుష్ప్రభావాలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ముందుకు రావాలని సూచించారు. అదే సమయంలో ఏ విద్యార్థి ప్రవర్తనలోనైనా ఆకస్మిక మార్పులు కనిపిస్తే వాటిని నిర్లక్ష్యం చేయకుండా నిశితంగా పరిశీలించాలని చెప్పారు.

'మొబైల్ వినియోగానికి క్రీడలే పరిష్కారం'.. విద్యార్థుల్లో అధిక స్క్రీన్ టైమ్ మరో ప్రధాన సమస్యగా మారిందని ప్రధాని పేర్కొన్నారు. పిల్లలు రోజులో ఎంతసేపు మొబైల్, ఇతర స్క్రీన్లను చూస్తున్నారు? రాత్రివేళల్లోనూ ఫోన్లు ఉపయోగిస్తున్నారా? అనే విషయాలను తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు చర్చించాలని సూచించారు. స్క్రీన్ టైమ్‌ను తగ్గించేందుకు కేవలం ఆంక్షలు విధించడం కంటే పిల్లల్లో క్రీడలు, శారీరక ఆటలు, సృజనాత్మక కార్యకలాపాలపై ఆసక్తి పెంచడం ద్వారా సహజంగానే మొబైల్ వినియోగాన్ని తగ్గించవచ్చని మోదీ అన్నారు. జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ)ను ప్రస్తావించిన ప్రధాని పిల్లలను తరగతి గదికే పరిమితం చేయకూడదని అన్నారు. నిజ జీవిత నైపుణ్యాలు, వివిధ రకాల పనులు, సమాజంతో వారికి పరిచయం కల్పించాలని సూచించారు. విద్య కేవలం పుస్తకాల్లోని విషయాలకు పరిమితం కాకుండా జీవితాన్ని అర్థం చేసుకునేలా ఉండాలని పేర్కొన్నారు.

మహిళల్లో క్యాన్సర్ అవగాహనపై ప్రశంస.. తన పరిసర ప్రాంతాల్లో మహిళలకు రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తున్న ఓ ఉపాధ్యాయురాలి ప్రయత్నాన్ని ప్రధాని ప్రత్యేకంగా ప్రశంసించారు. తన లోక్‌సభ నియోజకవర్గమైన వారణాసిలో తాను రొమ్ము క్యాన్సర్ అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయాన్ని గుర్తుచేశారు. ఎక్కువ మంది మహిళలు స్క్రీనింగ్ కోసం ముందుకు వస్తున్నారని, ఈ కార్యక్రమంలో గిన్నిస్ వరల్డ్ రికార్డు కూడా నమోదైనట్లు మోదీ తెలిపారు.

82 మంది ఉపాధ్యాయులకు జాతీయ పురస్కారాలు.. ఈ ఏడాది జాతీయ ఉపాధ్యాయ పురస్కారా లకు మొత్తం 82 మంది ఉపాధ్యాయులు, విద్యావేత్తలు ఎంపికయ్యారు. ఇందులో పాఠశాల విద్య, అక్షరాస్యత విభాగం నుంచి 48 మంది, ఉన్నత విద్యా సంస్థలు, పాలిటెక్నిక్‌ల నుంచి 21 మంది, నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖకు చెందిన 13 మంది స్కిల్ ట్రైనర్లు ఉన్నారు.

కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి: పొన్నం ప్రభాకర్ డిమాండ్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన ఎమ్మెల్యే పదవికి తక్షణమే రాజీనామా చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధిగా తన బాధ్యతలు నిర్వర్తించని వ్యక్తి ఆ పదవిలో కొనసాగడం సమంజసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విషయమై ఈ నెల 6న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద 'మహా ధర్నా' నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

ఈ ధర్నాకు సంబంధించిన సన్నాహక సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రానికి వందేళ్ల నష్టం వాటిల్లిందని విమర్శించారు. "వెయ్యి రోజులుగా ఎమ్మెల్యేగా వేతనం తీసుకుంటున్న కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని, కనీసం తన నియోజకవర్గ ప్రజలకు కూడా అందుబాటులో ఉండటం లేదు. ప్రతిపక్ష నేతగా ఆయన పూర్తిగా విఫలమయ్యారు" అని ఆరోపించారు. కేసీఆర్ వైఖరిని ప్రజల దృష్టికి తీసుకెళ్లడానికే ఈ నిరసన కార్యక్రమం చేపడుతున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఇదే వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజాపాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తామని ఆయన తెలిపారు. ఈ మహా ధర్నాను విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.

లక్కీ లాటరీ సీఎం రేవంత్‌ను కూల్చే రోజులు త్వరలోనే ఉన్నాయి: కేటీఆర్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ యువతకు స్కిల్ లేదనడానికి రేవంత్ రెడ్డికి ఏ అర్హత ఉందని, ఆయన స్వయంగా ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో చేసిన మోసాలపై బీఆర్ఎస్ నిర్వహించిన 'యువభేరి' సభలో పాల్గొన్న కేటీఆర్, కేవలం లక్కీ లాటరీ తగలడం వల్లే రేవంత్ సీఎం అయ్యారని ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీనే గడగడలాడించిన తెలంగాణ యువశక్తికి రేవంత్ రెడ్డి ఓ లెక్కే కాదన్నారు. ఎన్నికల ముందు యూత్ డిక్లరేషన్ పేరిట పెద్ద పెద్ద మాటలు చెప్పిన కాంగ్రెస్ నేతలు, అధికారంలోకి వచ్చాక ఉద్యోగాలు ఇవ్వడం మానేసి లూటీఫికేషన్‌లు నడుపుతున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే పదవికి కేసీఆర్ రాజీనామా చేయాలంటున్న కాంగ్రెస్ నేతలకు కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన కేసీఆర్ రాజీనామా చేయాలా, లేక ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను వంచించిన రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలా అని ప్రశ్నించారు. ప్రజలకు చేసిన 420 రకాల మోసాలకు గానూ రేవంత్ రెడ్డి 420 సార్లు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేవలం ఒక్క మంత్రిని బర్తరఫ్ చేయడం కాదని, త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వాన్నే బర్తరఫ్ చేసే రోజులు రాబోతున్నాయని హెచ్చరించారు. మంత్రులు కమీషన్ల కోసం కొట్టుకుంటున్నారని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తమ ప్రభుత్వం 2.32 లక్షల ఉద్యోగాలు ఇస్తే, ఈ వెయ్యి రోజుల్లో కాంగ్రెస్ ఇచ్చినవి కేవలం 16 వేల ఉద్యోగాలేనని చెప్పారు. ఉద్యోగాల కల్పనపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.

'జాతీయ ప్రయోజనాలే మాకు ముఖ్యం'- రష్యా చమురు కొనుగోళ్లపై భారత్

దేశంలోని 1.4 బిలియన్ల మంది ప్రజల ఇంధన అవసరాలను తీర్చడమే లక్ష్యంగా తమ ఇంధన సేకరణ సాగుతోందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) స్పష్టం చేసింది. జాతీయ ప్రయోజనాలే తమకు మార్గనిర్దేశం చేస్తాయని చెప్పారు. రష్యా-ఉక్రెయిన్ సంక్షోభాన్ని కొన్ని దేశాలు చమురు లేదా ఇతర వస్తువులను కొనుగోలు చేయడం, చేయకపోవడంతో పరిష్కరించలేమని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ వ్యాఖ్యానించిన నేపథ్యంలో ఎంఈఏ ఈ ప్రకటన చేసింది. ఉక్రెయిన్ పర్యటనలో ఉన్న విదేశాంగ మంత్రి జైశంకర్ చేసిన వ్యాఖ్యలపై దిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో ఎంఈఏ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ వివరణ ఇచ్చారు. "ఇంధన దిగుమతుల విషయంలో మా విధానం ఏమిటో అందరికీ తెలిసిందే. మా జాతీయ ప్రయోజనాలు, 1.4 బిలియన్ల మంది ప్రజల ఇంధన అవసరాలను తీర్చాల్సిన బాధ్యతే మాకు మార్గదర్శకం. కీవ్‌లో పర్యటించిన విదేశాంగ మంత్రి జైశంకర్ ఆ దేశ విదేశాంగ మంత్రి ఆండ్రీ సిబిహాతో భేటీ అయ్యారు. అంతేకాకుండా ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీని కూడా కలిసి ద్వైపాక్షిక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రష్యా చమురు కొనుగోళ్లపై వస్తున్న ప్రశ్నలపై జైశంకర్ స్పందిస్తూ, కేవలం చమురు, అల్యూమినియం, మినరల్స్ లేదా ఎరువులను కొన్ని దేశాలు కొనడం లేదా కొనకపోవడం వల్ల ఈ యుద్ధం ముగిసిపోదని స్పష్టం చేశారు. ఈ సంఘర్షణ కేవలం దౌత్యం, చర్చల ద్వారానే పరిష్కారమవుతుందని, భారత్ ఎప్పుడూ దానినే ప్రోత్సహిస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. 'ఉక్రెయిన్ వైపు నుంచి వారికి కొన్ని అభిప్రాయాలు ఉన్నాయి, వాటిని మేం గౌరవిస్తాము. అలాగే మాకు మా సొంత విధానాలున్నాయి, ఇతరులు కూడా వాటిని గౌరవిస్తారని ఆశిస్తున్నాం' అని ఆయన పేర్కొన్నారు. యుద్ధభూమిలో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించదని, "ఇది యుద్ధ యుగం కాదు" అనే భారత్ వైఖరిని జైశంకర్ పునరుద్ఘాటించారని రణ్‌ధీర్ జైస్వాల్ తెలిపారు. యుద్ధానికి ముగింపు పలకాలని ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా గుర్తుచేశారు. శాంతి స్థాపన కోసం, యుద్ధాన్ని ముగించేందుకు భారత్ ఏ విధంగానైనా సహకరించడానికి సిద్ధంగా ఉందని ఎంఈఏ స్పష్టం చేసింది. నేపాల్‌లో సంభవించిన వరదల వల్ల వేయి మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం పట్ల రణ్‌ధీర్ జైస్వాల్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. నేపాల్ ప్రజలకు భారత్ పూర్తి సంఘీభావాన్ని ప్రకటిస్తుందన్నారు.

తెలంగాణ కెరటం
TELANGANA KERATAM
తెలుగు దినపత్రిక TELUGU DAILY NEWS PAPER
ఆదివారం 06 సెప్టెంబర్ 2026

కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుర్రపు కృష్ణ జన్మదిన వేడుకలు...

తెలంగాణ, కెరటం స్టేట్ ఇంచార్జ్ షేక్ మహబూబ్ 5, సెప్టెంబర్: ఆందోల్ జోగిపేట్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుర్రపు కృష్ణ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ మైనార్టీ నాయకులు మహమ్మద్ ఆబిద్ ఆధ్వర్యంలో గజమాల వేసి సాల్వతో సన్మానించి కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మైనార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ ఆబిద్ మాట్లాడుతూ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుర్రపు కృష్ణ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆయురా రోగ్యాలతో మంచిగా ఉండాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ కెరటం స్టేట్ ఇంచార్జ్ షేక్ మహబూబ్ మైనార్టీ నాయకులు బాబా మహమ్మద్ రసూల్ మమ్మద్ కాజా తదితరులు పాల్గొన్నారు మైనార్టీ తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు..

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 5): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని గోకుల్ నగర్ శ్రీకృష్ణ దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక ఉత్సవాల్లో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు.ఆలయంలో శ్రీకృష్ణ పరమాత్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ నిర్వాహకులు, భక్తులతో కలిసి జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకృష్ణుడి ధర్మం, సత్యం, నీతి, మానవతా విలువలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ విజయాన్ని చాటే మహా బైక్ ర్యాలీ

- ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతోంది.

- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 5) : నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ పథకాల విజయాన్ని ప్రజల ముందుకు తీసుకెళ్లేందుకు సెప్టెంబర్ 6న భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నాం. అని టిపి వేసేసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు.సెప్టెంబర్ 6, ఆదివారం నాగర్క ర్నూల్ జిల్లా అచ్చంపేట మండల పరిధిలోని హాజీపూర్ → అచ్చంపేట అంబేద్కర్ చౌరస్తా వరకుఈ భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని నియోజకవర్గం ఈ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, అభిమాను లు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజా ప్రభుత్వ అభివృద్ధి – సంక్షేమానికి మన బలాన్ని చాటుదామన్నారు. అభివృద్ధి మన లక్ష్యం అని, సంక్షేమం మన బాధ్యతని, ప్రజా ప్రభుత్వానికి ప్రజలే బలమన్నారు.అచ్చంపేట ప్రగతి పథంలో ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

గురుపూజ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 5) : గురుపూజ దినోత్సవాన్ని పురస్కరించు కొని శనివారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేటనియోజకవర్గంలోని ఉపాధ్యాయులకు సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.అచ్చంపేట పట్టణంలో సీబీఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉత్తమ సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు.ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులుగా నిలుస్తూ, విద్యార్థుల్లో విజ్ఞానం, క్రమశిక్షణ, నైతిక విలువలను పెంపొందించేందుకు చేస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి, అచ్చంపేట డివిజన్ సబ్ కలెక్టర్ తదితరులు పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల ఎంఈవోలు , ప్రిన్సిపాల్ లు, జిహెచ్ఎం, ప్రత్యేక అధికారు, తమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామ మహిళ సమైక్య భవనం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ..

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 5) : నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో గ్రామ మహిళ సమైక్య భవన నిర్మాణానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతి గ్రామంలో మహిళా సంఘాల బలోపేతానికి ఈ భవన నిర్మాణాలు రాష్ట్రవ్యాప్తంగా మంజూరు చేయడం జరిగిందని,మహిళా సంఘాల ను వడ్డీ లేని రుణాలు, మరియు కుటీర పరిశ్రమలు ఆహార శుద్ధి వంటి యూనిట్లను ఉపాధి కార్యక్రమాలను మహిళలకు కేటాయిం చడం జరిగిందని తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో మహిళా సాధికారిక వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. తెలంగాణ ప్రజాపాలనలో ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఆధార్ కార్డుతో ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యము కల్పించడం జరిగిందని ప్రజాపాలన ప్రభుత్వం మహిళలకు ఉపాధి కల్పన రూపంలో పెట్రోల్ బంకులు,ఆర్టీసీ బస్సులు, కుట్టుమిషన్ల రూపంలో మహిళలు తన స్వశక్తితో ఎదగాలని మహిళలకు పెద్దపీట వేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,వివిధ శాఖ అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

మాచారం గ్రామంలో ఎమ్మెల్యే మార్నింగ్ వాక్

ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 5): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో శనివారం టీపీసీసీ ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మార్నింగ్ వాక్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూమార్నింగ్ వాక్ కార్యక్రమంలో స్థానిక సమస్యలపై గ్రామ సమస్యలు ఏ విధంగా ఉన్నాయని గ్రామ ప్రజలను తెలుసుకొని నీటి సదుపాయం మరియు డ్రైనేజ్ వ్యవస్థ స్థానిక సమస్యలపై అడిగి తెలుసుకుని గ్రామంలో ఏ సమస్య ఉన్న స్థానిక సర్పంచ్ మరియు అధికారులు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖ అధికారులు, తదితరులు, పాల్గొన్నారు..

కేటీఆర్ మెప్పు కోసం మంత్రి వివేక్‌పై బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు...

ప్రజలు తిరస్కరించినా తీరు మారలేదు..

యువత భవిష్యత్తుతో సుమన్ చెలగాటం వద్దు... పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ...

తెలంగాణ కెరటం మంచిర్యాల జిల్లా ప్రతినిధి రాంవేణు చెన్నూర్: కేటీఆర్ మెప్పు కోసం బాల్క సుమన్ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మండిపడ్డారు. ప్రజలు తిరస్కరించిన తర్వాత కూడా తన వైఖరిని మార్చుకోకుండా నిరాశతో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు. పదేళ్ల పాటు ఎంపీగా, ఎమ్మెల్యేగా అధికారంలో ఉన్న బాల్క సుమన్ ప్రజల తీర్పును గౌరవించి, గత అనుభవాలను ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచి ంచారు. నిన్న బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలపై స్పందించిన ఎంపీ వంశీకృష్ణ.. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ న్యాయ నిర్ణేతలని అందుకే బాల్క సుమన్ ను చిత్తు చిత్తుగా ఓడించారని అన్నారు. ప్రజలకు సేవ చేసే అవకాశం లేదనే అసహనంతో గోడలు బద్దలు కొడతామని, బాంబులు వేస్తామని, పోలీసు అధికారులపై దాడులు చేస్తామని మాట్లాడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాజకీయ ప్రయోజనాల కోసం యువతను రెచ్చగొట్టడం, తప్పుదోవ పట్టించడం మానుకోవాలని హితవు పలికారు.

మంత్రి వివేక్‌పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు....

మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి చెన్నూర్ అభివృద్ధి, యువత భవిష్యత్తు, విద్య, ఉద్యోగ అవకాశాల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎంపీ వంశీకృష్ణ తెలిపారు.

అలాంటి నాయకుడిపై కేవలం కేటీఆర్ మెప్పు పొందేందుకు బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. విమర్శలు చేయాలంటే ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై నిర్మాణాత్మకం గా మాట్లాడాలని సూచించారు.

యువత భవిష్యత్తుతో చెలగాటం వద్దు...

"యువతను రాజకీయాలకు ఉపయోగించుకోవడం కాదు.. వారి భవిష్యత్తును నిర్మించాలి" అని ఎంపీ వంశీకృష్ణ స్పష్టం చేశారు. చెన్నూర్ యువత, విద్యార్థులు, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగుల సమస్యలపై బాధ్యతగా మాట్లాడాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో అధికారంలో ఉన్న సమయంలో ప్రజల కోసం ఏం చేశారో ప్రజలు గమనించారని, అందుకే తమ తీర్పును ఇచ్చారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రజల తీర్పును గౌరవించి నిర్మాణాత్మక రాజకీయాలు చేయాలని సూచించారు.

గత పాలనపై ప్రజలకు అన్నీ తెలుసు...

బాల్క సుమన్ గతంలో ఎంపీగా, ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు తీసుకున్నారనే ఆరోపణలు, ఇసుక మాఫియా, భూ మాఫియాకు సంబంధించిన ఆరోపణలు, యువతను మోసం చేశారనే ఆరోపణలు ప్రజల్లో ఉన్నాయని ఎంపీ వంశీకృష్ణ విమర్శించారు.ఈ ఆరోపణలపై ప్రజలు ఇప్పటికే తమ తీర్పు చెప్పారని, అందుకే బాల్క సుమన్‌ను రాజకీయంగా ఇంటికే పరిమితం చేశారని ఏద్దేవా చేశాడు.

యువత, విద్యార్థుల విషయంలో బాధ్యతాయుతమైన రాజకీయాలు చేయాలని, ఎవరినీ బెదిరించి లేదా తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరించకూడదని ఎంపీ సూచించారు.

తెలంగాణ యువతకు ప్రపంచస్థాయి అవకాశాలే లక్ష్యం...

"కేటీఆర్ పిల్లలు మాత్రమే మంచి పాఠశాలల్లో చదవాలా? తెలంగాణ పిల్లలు కూడా జర్మనీ, జపాన్, అమెరికా వంటి దేశాలకు వెళ్లి చదువుకోవాలి. మన పిల్లలకు కూడా ప్రపంచస్థాయి విద్య, ఉద్యోగ అవకాశాలు రావాలి" అని ఎంపీ వంశీకృష్ణ అన్నారు. తెలంగాణ యువతకు ప్రపంచస్థాయి విద్య, నైపుణ్యాలు, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మంత్రి వివేక్ వెంకటస్వామి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. యువతకు మెరుగైన విద్య, నైపుణ్యాలు, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం, తమ బృందం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం 25 వేల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా యువతకు అవకాశాలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజల కోసం, యువత కోసం, ఉద్యోగాల కోసం చేస్తున్న పోరాటాన్ని ఎన్ని అడ్డంకులు ఎదురైనా కొనసాగిస్తామని ఎంపీ వంశీకృష్ణ స్పష్టం చేశారు. "కేటీఆర్ మెప్పు కోసం అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని . ప్రజల తీర్పును గౌరవించాలని .. యువత భవిష్యత్తు కోసం పనిచేయాలని . మాటల్లో కాదు, చేతల్లో ప్రజలకు సేవ చేసి చూపించాలని " అని బాల్క సుమన్‌కు ఎంపీ వంశీకృష్ణ సూచించారు.

ఆర్టీసీబస్టాండ్‌లో లీకేజ్ వాటర్ పైప్ లైన్..

దుర్వాసనతో ఇబ్బందిపడుతున్న ప్రయాణికులు.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 5): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులకు టాయిలెట్ బాత్రూంలో అవసరాల మేరకు డిపో నుంచి బస్టాండ్ కి వాటర్ ను సప్లై అయ్యే మార్గమధ్యలో బైక్ పాయింట్ వెనుక భాగాన పైప్ లైన్లు లీకేజ్ కావడంతో వాటర్ వృథాగా పోయే నీటి మడుగులో పందులు పొర్లడంతో దుర్వాసన ప్రయాణికు, పొరుగు వారికి ఇంట్లోవారికి ఇబ్బందికారంగా మారింది. గత మూడు నెలల క్రింద మేనేజర్ కి విన్నవించుకున్న ఎలాంటి స్పందనలేదని, కొత్తగా వచ్చిన ఆర్టీసీ డిపో మేనేజర్ వెంటనే చర్యలు తీసుకొని మరమ్మతులు చేయించాలని ప్రయాణికులు తమ ఆవేదన వ్యక్తపరిచారు.

అచ్చంపేటలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం..

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 5): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని ప్రైవేట్ జూనియర్ డిగ్రీ కళాశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కదిరే మల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దిన ఘనత ఉపాధ్యాయులకు దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ప్రిన్సిపాల్ సాయిబాబు, అధ్యాపకులు శ్రీరామ్ రమేష్, సురేష్, రవి, అంజలి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని పనులను చూసి ఓర్వలేక మతి భ్రమించి మాట్లాడుతున్న బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు...

- మంత్రి వివేక్ వెంకటస్వామి..

తెలంగాణ కెరటం మంచిర్యాల జిల్లా ప్రతినిధి రాం వేణు : చెన్నూరు క్యాంప్ ఆఫీసులో కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ చెన్నూరు మున్సిపాలిటీలో యాభై లక్షల రూపాయల నిధులతో 2 కమ్యూనిటీ భవనాలకు భూమి పూజ చేసుకున్నామని చెన్నూరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. కావాలనే ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని అభివృద్ధిని చూసి ఓర్వలేక పిచ్చి పట్టినట్లు కారుకూతలు కొస్తున్నారని మంత్రి వివేక్ వెంకటస్వామి మండిపడ్డారు.

మన చెన్నూరు నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాను...

- చెన్నూరులో రోడ్లు డ్రైనేజీలు అధ్వాన్నంగా ఉండేవి
- నేను వచ్చాక సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ పనులు చేసానని అన్నారు
- గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం హయాంలో ఇక్కడ ఏం పనులకు నిధులు మంజూరు చేయలేదని
- చెన్నూరులో కేవలం సెంట్రల్ లైటింగ్ రోడ్డు వెడల్పు పనులు మాత్రమే చేశారు అని, ఎన్నికల సమయంలో కేవలం శంకుస్థాపనలు చేసి కొబ్బరి కాయలు కొట్టి హడావిడి చేశారని అది అందరికీ తెలుసునని అన్నారు. అంతేకాదు గత ప్రభుత్వ హయాంలో కాంట్రాక్టర్ లకు నిధులు చెల్లించకుండా జాప్యం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నేను ఎమ్మెల్యేగా చెన్నూరు రూపు రేఖలు మార్చాలని అహర్నిశలు కృషి చేస్తున్నాను అని అన్నారు. రోడ్డు వెడల్పు పనుల్లో స్థానిక ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కూల్చివేతలు చేసుకుంటున్నారని, రోడ్డు వెడల్పు పనుల్లో ఎవరైతే ఉపాధి కోల్పోతున్నారో వారికి షాప్స్ కట్టించి ఇవ్వడం జరుగుతుందని భరోసా ఇచ్చారు, అంతేకాకుండా మంచి నీటి పథకంలో భాగంగా 30 కోట్ల రూపాయల నిధులతో పనులు వేగవంతంగా జరుగుతున్నాయని చెప్పారు. విద్యార్థుల కోసం నియర్ కళాశాల, డిగ్రీ కళాశాల భవన పనులకు నిధులు కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు. చెన్నూరు పట్టణాన్ని ఒక మోడల్ పట్టణంగా తీర్చిదిద్దాల్లన్నదే నా ప్రధాన ధ్యేయం, వచ్చే సంవత్సరంలో పుష్కరాల్లో భాగంగా సుమారు 70 కోట్ల రూపాయల నిధులతో పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు. బీజేపీ నేతలు మొన్న తప్పుడు ఆందోళనలు చేయడం సరికాదని అన్నారు. ఇక్కడ ప్రజాపాలన జరుగుతుంది.. బోల్డోజర్ పాలన బీజేపీ చేస్తుందని, కావాలనే బీజేపీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, గోదావరికి వెళ్లడానికి 10 వ వార్డులో రోడ్డు వెడల్పు కోసం 6 కోట్లు మంజూరు చేయడం జరుగుతుందని అభివృద్ధి బాటలో ముందు ఉన్నామని అన్నారు.

పట్టణంలోని పోచమ్మ ఆలయ అభివృద్ధికి 2 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని ఈవిషయం అందరికీ తెలుసని, చెన్నూరులో టూరిస్ట్ సెంటర్గా ఏర్పాటు చేయడానికి 17 కోట్ల నిధులతో రూపకల్పన చేయడం జరుగుతుందని, ఈరోజు చెన్నూరు పట్టణంలో 3 కమ్యూనిటీ భవనాలకు సుమారు 75 లక్షల నిధులతో భూమిపూజ చేసుకున్నాము, జోడువాగులు వద్ద మన ఎంపీ వంశీ కృష్ణ ఫాలో అప్ చేసి పనులకు 100 కోట్ల నిధులు శాంక్షన్ చేసుకున్నారు. టెండర్ ప్రక్రియ జరుగుతుందని త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు.

చెన్నూరు డిపో చెన్నూరు ప్రజల చిరకాల వాంఛా.. డిపో పనులు గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో ఆగిపోయాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నేను ఆ పనులను ప్రారంభించడానికి ప్రయత్నాలు చేస్తున్నానని త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని తెలియచేసారు. 100 పడకల ఆసుపత్రి భవనాన్ని ఈ నెలలో ప్రారంభం చేసుకోవడం జరుగుతుందని ఇప్పటికే 23 మంది డాక్టర్లు మనకు రావడం జరిగిందని మంత్రి వివేక్ తెలిపారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన విజయవంతంగా వెయ్యి రోజులు పూర్తి అయినందుకు కార్యకర్తలు పెద్ద ఎత్తున భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు మంత్రి వివేక్ వెంకటస్వామి నేను సైతం అంటూ ఉత్సాహంగా బైక్ నడిపించి కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్లు, జడ్పీటీసీ లు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

భక్తిశ్రద్ధలతో మేరు సంఘం మహాపాదయాత్ర

తెలంగాణ, కెరటం స్టేట్ ఇంచార్జ్ షేక్ మహబూబ్ 5, సెప్టెంబర్ : పటాన్చెరు: పటాన్చెరు మేరు సంఘం ఆధ్వర్యంలో మహాదేవుని ఆలయం నుంచి బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయం వరకు మహాపాదయాత్రను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పటాన్చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పటాన్చెరువు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ గార్లు ముఖ్య అతిథులుగా పాల్గొని, జెండా ఊపి మహాపాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ, ఆధ్యాత్మికత, భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు సమాజంలో ఐక్యత, సోదరభావాన్ని చాటిచెప్పే ఇలాంటి భక్తి కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. మేరు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహాపాదయాత్ర విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గూడెం మధుసూదన్ రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ విజయ్ బండ్లగూడ టౌన్ ప్రెసిడెంట్ భారత్ ఆల్విన్ కాలనీ ప్రెసిడెంట్ సత్యనారాయణ మేరు సంఘం అధ్యక్షుడు రాచర్ల శ్రావణ్ కుమార్ మేరు సంఘం సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టిఆర్పి షాద్నగర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా మీదికేరి రాధాకృష్ణ

షాద్నగర్ సెప్టెంబర్ 05 (తెలంగాణ కెరటం) : తెలంగాణ రాజ్యాధికార పార్టీ(౹ా) షాద్నగర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా మీదికేరి రాధాకృష్ణ గారిని ఎన్నుకున్నారు. శనివారం హైదరాబాద్ తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యాలయంలో అధ్యక్షులు తీన్మార్ మల్లన్న రాధాకృష్ణ గారికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ... తీన్మార్ మల్లన్న గారు బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు పోరాటాన్ని మెచ్చి పార్టీలో చేరడం జరిగింది రాష్ట్ర అధ్యక్షులు ఆదేశా అనుసారం బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం వచ్చేవరకు పోరాటం సాగిస్తామని జనాభా ప్రాతిపదికంగా రాజ్యాధికారం ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బండారి రమేష్ యాదవ్, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు నరసయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జనార్ధన్, రాష్ట్ర నాయకురాలు వాసుకి, రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి జిల్లా అధికార ప్రతినిధి బూస జంగన్న,తాలూకా అధ్యక్షులు ఎమ్మె సంతోష్,కొందుర్గు మండల అధ్యక్షులు దర్గా వెంకటయ్య, చౌదర్ గూడెం మండల అధ్యక్షులు రాములు, ,గుండ్ల నవీన్, కాశ యాదయ్య, రామచంద్రయ్య మరియు నాయకులు పాల్గొన్నారు.

నేడు కరీంనగర్లో జరిగే సిపిఐ నాలుగో మహాసభలకు అధిక సంఖ్యలో తరలిరండి..

- కార్మికుల హక్కుల సాధనకై నిర్వహించే చలో కరీంనగర్ను విజయవంతం చేయండి...

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 5): నేడు ఆదివారం కరీంనగర్ పట్టణంలో 50 వేల కార్మికులతో ర్యాలీ, భారీ బహిరంగ సభ కు నాగర్కర్నూల్ జిల్లా నలుమూలల నుండి కార్మికులు వేలాదిగా తరలిరండి, కార్మికుల హక్కుల సాధనకై హలో కార్మిక, చలో కరీంనగర్ విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ పిలుపునిచ్చారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ లక్ష్మణ ఆచారి భవన్, సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏఐటీయూసీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 6,7, 8 తేదీలలో కరీంనగర్ పట్టణంలో ఏఐటీయూసీ రాష్ట్ర నాలుగో మహాసభలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారని, కార్మిక సోదరులు అందరూ పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సిపిఐ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి, ఏఐటియుసి రాష్ట్ర ఇంచార్జ్ వివెస్ బోస్,ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎండి యూసుఫ్, ఎస్ బాలరాజు, ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గం, కౌన్సిల్, తో పాటు ప్రతినిధులుగా 500 మంది పాల్గొంటారని, 1920లో అక్టోబర్ 31న ఆవిర్భవించి ఎన్నో సవాలనే ఎదుర్కొని నేటికీ 105 సంవత్సరాలు ఏఐటీయూసీ పూర్తి చేసుకున్నదని, ఏఐటియుసి పోరాటత ఫలితంగా అనేక కార్మిక చట్టాలను సాధించడం జరిగిందని, అన్ని కార్మిక వర్గాల హక్కుల కోసం, నిరంతరం పోరాడుతూ కార్మికుల పక్షాన నిలబడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఎండగడుతూ కార్మికుల హక్కులను కాలరాస్తుంటే చూస్తూ ఊరుకోకుండా హక్కులను కాపాడుకోవాలని కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు కర్షకులు, కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని, పర్మినెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని, మున్సిపాల్టీ, పంచాయతీ కార్మికులకు ఒకటో తారీఖున జీతాలు ఇవ్వాలని, మున్సిపాలిటీ కార్మికులకు వారాంతపు సెలవులు, నెల సెలవులు, క్యాజువల్ సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తే, రాష్ట్ర ప్రభుత్వం తలొగ్గి డిమాండ్లను అంగీకారించిందని, అదేవిధంగా ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు సాధించుటకై కొరకు తెలంగాణ వ్యాప్తంగా ఆగస్టు 24న బంధువుకి పిలిపిస్తే రాష్ట్ర ప్రభుత్వం త్వరలో తోటి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి 13 రకాల డిమాలను ఇవ్వడం జరిగిందని, ఎన్నో రకాలుగా పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులు ఇంకా ఎన్నో సాధించుకోవాల్సింది, 44 చట్టాలను రద్దుచేసిన కేంద్ర ప్రభుత్వాన్ని మెడల్వంచి 44 కార్మిక చట్టాలను పునరుద్దించాలని హలో కార్మిక,చలో కరీంనగర్ పట్టణంలో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాగర్ కర్నూల్ మండల నాయకులు ఈర్ల హుస్సేన్, కొత్త రామస్వామి, వంకేశ్వరం శ్రీనివాసులు, చారి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు,

చంద్రకల్ గ్రామ అభివృద్ధికి సహకరించండి.

ఎంపీ డా,మల్లు రవికి వినతి పత్రం అందజేసిన సిపిఐ నేతలు.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 5): నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడానికి విచ్చేసినటువంటి నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు ఎంపీ మల్లు రవి ని సిపిఐ చంద్రకల్ గ్రామ నాయకులు బండి లక్ష్మీపతి సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు,కందూరి వెంకటమ్మ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు, పుట్ట కురుమయ్య వార్డు మెంబర్, పుట్ట స్వామి, దాసరి మల్లేష్, శివుడు, కలిసి ప్రధాన రహదారి నుండి గ్రామానికి వచ్చే బీటీ రోడ్డు మరియు గ్రామంలోని చాకలి బాలస్వామి ఇంటి నుండి ఊరకుంట వరకు, అదేవిధంగా గిర్ని దగ్గర నుంచి ఊరకుంట వరకు అదేవిధంగా ప్రధానంగా ఎస్సీ కాలనీలో సిసి రోడ్లు డ్రైనేజీలను మరియు హైమస్ లైట్లను ఎంపీ నిధుల ద్వారా నిధులు విడుదల చేసి ఏర్పాటు చేయాలని, అదేవిధంగా గ్రామంలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక నిధులు విడుదల చేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కోరుతూ సిపిఐ నేతలు వినతిపత్రం సమర్పించారు వీటన్నిటికీ సానుకూలంగా స్పందించి వీటన్నిటిని ఏర్పాటు చేయిస్తానని మల్లు రవి మాట ఇచ్చినందుకు వారికి చంద్రకల్ గ్రామ శాఖ సిపిఐ పార్టీ తరఫున విప్లవాభి వందనాలు తెలియజేశారు.

విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదు.

శ్రీకాంత్ భీమా...

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 5): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో శనివారం బీఆర్ఎస్ పార్టీ మరియు బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ భీమా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని శ్రీకాంత్ భీమా డిమాండ్ చేశారు. ముఖ్యంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్లను తక్షణమే విడుదల చేయడంతో పాటు, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ను ప్రకటించి ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అచ్చంపేట ఆర్డీవో కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విద్యార్థులు, నిరుద్యోగ యువతను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని ఆయన అన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ అందక అనేక మంది విద్యార్థులు తమ చదువులను కొనసాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారని, స్కాలర్షిప్ల కోసం విద్యార్థులు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ క్యాలెండర్ను ప్రకటించి, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ అందే వరకు, స్కాలర్షిప్లు విడుదలయ్యే వరకు, నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే వరకు తాను వారి పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తానని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ భీమా స్పష్టం చేశారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత హక్కుల కోసం చేసే పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ మరియు బీఆర్ఎస్ వీ ఎల్లప్పుడూ అండగా ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నరసింహ గౌడ్ ,పర్వతాలు ,మండల అధ్యక్షులు,మాజీ ప్రజా ప్రతినిధులు ,బిఆర్ ఎస్ వి నాయకులు వంశీ నాయక్ ,అశోక్ రెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

నాక తండాలో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన కౌన్సిలర్ సింగపాగ శిరీష అనిల్ కుమార్

షాద్నగర్ సెప్టెంబర్ 05 (తెలంగాణ కెరటం) : షాద్ నగర్ మున్సిపాలిటీ 5వ వార్డు పరిధిలోని నాక తాండ లో శనివారం సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డ్ కౌన్సిలర్ సింగపాగ శిరీష అనిల్ కుమార్ పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించి సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో వార్డులో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కౌన్సిలర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు పంతులు, శివరాములు యాదవ్, మాజీ వార్డు సభ్యులు, గడ్డం కృష్ణయ్య, కావాలి కృష్ణయ్య, మాజీ వార్డు సభ్యులు, సింగ పాగా లక్ష్మయ్య, బాల్ రామ్ నాయక్ . బాబు నాయక్. లింగం నాయక్, శివ నాయక్. మంగ్య నాయక్, శంకర్ నాయక్, దేవ్ సింగ్ నాయక్, ప్రభు నాయక్, మున్నా నాయక్. సుమన్ నాయక్, యాదగిరి, వెంకటేష్ నాయక్. రద్య నాయక్.

నేడు నిర్వహించే బైక్ ర్యాలీని విజయవంతం చేయండి...

అమ్రాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 5): నేడు ఆదివారం అచ్చంపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే బైక్ ర్యాలీ విజయవంతం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంఏ రహీం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన 1000 రోజుల పాలనను పురస్కరించుకొని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ బైకు ర్యాలీ ప్రధాన ఉద్దేశం అని శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకురేపటి బైకు ర్యాలీ కార్యక్రమం ఉదయం 9 గంటలకు హాజీపూర్ చౌరస్తా నుండి అచ్చంపేట అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ కార్యక్రమం జరుగుతుందని. కావున గ్రామ మండల పార్టీ అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యక్రమాన్ని విజయవంతం కోరారు. ఈ కార్యక్రమంలో అమ్రాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

హామీలు అమలు చేయకపోతే రేవంత్ రెడ్డి పోస్టు ఊడక తప్పదు: ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హెచ్చరిక

తెలంగాణ, కెరటం స్టేట్ ఇంచార్జ్ షేక్ మహబూబ్ 5, సెప్టెంబర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడుస్తున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని, జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని, యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల విఫల పాలనకు నిరసనగా నాలుగో రోజు సంగారెడ్డిలో విద్యార్థి--యువజన నిరసన ర్యాలీ నిర్వహించారు.

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పట్టణంలోని ప్రధాన ప్రాంతాల్లో నిరసన ప్రదర్శన నిర్వహించి ... అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పూలమాల వేశారు .

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో యువత, విద్యార్థులు, నిరుద్యోగులకు అనేక హామీలు ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు.“వంద రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు వెయ్యి రోజులు పూర్తవుతున్నాయి. అయినా ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్య పరిష్కారం కాలేదు, జాబ్ క్యాలెండర్ అమలు కాలేదు, యూత్ డిక్లరేషన్ హామీలు నెరవేరలేదు. యువతకు ఇచ్చిన మాట ఏమైంది? నిరుద్యోగులకు చూపించిన ఆశలు ఏమయ్యాయి?” అంటూ ప్రశ్నించారు.అధికారం కోసం అవగాహన లేకుండా ఇష్టానుసారంగా హామీలు ఇచ్చి ఇప్పుడు వాటిని అమలు చేయకుండా యువత, విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటలాడుతోందని ఆరోపించారు.

రేవంత్ రెడ్డి తన భాషను మార్చుకోవాలని, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నాలు చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. “రేవంత్ రెడ్డి ఉపయోగిస్తున్న భాషను చూసి విద్యార్థులు, యువత కూడా అదే స్థాయిలో ప్రశ్నిస్తున్నారు. యువతను తక్కువ అంచనా వేయొద్దు” అని అన్నారు. దేశవ్యాప్తంగా యువత తమ హక్కుల కోసం పోరాడిన సందర్భాలను గుర్తుచేస్తూ, ప్రజాస్వామ్య గొంతును అణచివేయాలని ప్రయత్నించినా యువత ఉద్యమాలు ఆగవని స్పష్టం చేశారు.“హామీలు అమలు చేయకపోతే బీఆర్ఎస్ పార్టీ పోరాటం మరింత ఉధృతం అవుతుంది. యువత, విద్యార్థుల పక్షాన చివరి వరకు నిలబడతాం అని ఇచ్చిన మాట నిలబెట్టుకునే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటాం అని ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి, జాబ్ క్యాలెండర్ అమలు చేయాలి, యూత్ డిక్లరేషన్ హామీలను నెరవేర్చాలి. లేకపోతే ప్రజా ఉద్యమం తీవ్రతరం అవుతుంది” అని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హెచ్చరించారు.

“హామీలు అమలు చేసే వరకు మా పోరాటం ఆగదు... యువతకు న్యాయం జరిగే వరకు మా అడుగులు వెనక్కి పడవు” అంటూ ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

ఈ నిరసన ర్యాలీలో విద్యార్థులు, యువజన నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో చంద్ర గౌడ్, మాజీ డీసీసీబీ వైస్ పట్నం మాణిక్యం, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, హకీం, మాజీ సీడీసీ చైర్మన్ లు కాసాల బుచ్చిరెడ్డి , విజేందర్ రెడ్డి, డాక్టర్ శ్రీహరి, మందుల వరలక్ష్మి , మనోహర్ గౌడ్, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు యువత నాయకులు శ్రవణ్ రెడ్డి, వాజిత్ పెద్ద ఎత్తున యువకులు విద్యార్థులు పాల్గొన్నారు .

ఆరు గ్యారంటీలు,పేరుతో కాంగ్రెస్ హామీల పేరుతో ప్రజలను మోసం

-కరోనా కాలంలోనూ రైతుబంధు ఇచ్చిన కేసీఆర్..

మూడేళ్లలో అన్నీ బంద్ చేసిన రేవంత్

-హబ్సిపూర్ రైతు మహాధర్నాలో మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజం

దుబ్బాక:సెప్టెంబర్05,(తెలంగాణ కెరటం)మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల కోసం 24 గంటల ఉచిత విద్యుత్, సాగునీరు, రైతుబంధు, రైతుబీమా, ఎరువులు అందించి రైతు బాంధవుడిగా నిలిచారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో రైతులను అన్ని విధాలా ఇబ్బందులకు గురిచేసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుల పాలిట రాక్షసుడిగా మారారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.దుబ్బాక మండలం హబ్సిపూర్‌లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు మహాధర్నాలో హరీశ్‌రావు పాల్గొని మాట్లాడారు. రైతుబిడ్డగా కేసీఆర్‌కు ఉన్న ప్రేమ రేవంత్‌రెడ్డికి ఉందా అని ప్రశ్నించారు.?కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ రైతుబంధు అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదని, నేడు రైతులు ఎరువుల కోసం రోజుల తరబడి తిరగాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. కేసీఆర్ పాలనకు, ప్రస్తుత కాంగ్రెస్ పాలనకు ఉన్న తేడాను రైతులు, ప్రజలు గమనించాలని కోరారు.

ఆరు గ్యారంటీలు, పేరుతో కాంగ్రెస్ హామీల పేరుతో ప్రజలను మోసం -ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీలు, హామీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో ప్రాజెక్టులు నిర్మించి సాగునీరు అందిస్తే, ప్రస్తుతం ఉన్న నీటిని కూడా రైతులకు సక్రమంగా అందించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు.దుబ్బాక నియోజకవర్గంలో సాగునీటి ఉపకాలువల నిర్మాణం చేపట్టాలని, ఇప్పటికే ఉన్న కాలువల్లో పూడికతీత పనులు చేపట్టాలని పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించి, సాగునీరు, ఎరువులు, ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

రైతులతో కలిసి వంటా--వార్పు

తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజల హక్కుల కోసం వంటా--వార్పు కార్యక్రమాలు నిర్వహించామని, ఇప్పుడు రైతుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రైతులతో కలిసి వంటా--వార్పు చేపట్టాల్సి వచ్చిందని హరీశ్‌రావు అన్నారు. రైతుల ఆవేదనను ప్రభుత్వం పట్టించుకోకపోతే ప్రజా ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.అనంతరం మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి రైతులతో కలిసి వంటా--వార్పు కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులకు స్వయంగా భోజనం వడ్డించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయకపోతే రేవంత్ రెడ్డి పోస్టు ఊడక తప్పదు: ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హెచ్చరిక

తెలంగాణ, కెరటం స్టేట్ ఇంచార్జ్ షేక్ మహబూబ్ 5, సెప్టెంబర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడుస్తున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని, జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని, యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల విఫల పాలనకు నిరసనగా నాలుగో రోజు సంగారెడ్డిలో విద్యార్థి--యువజన నిరసన ర్యాలీ నిర్వహించారు.

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పట్టణంలోని ప్రధాన ప్రాంతాల్లో నిరసన ప్రదర్శన నిర్వహించి ... అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పూలమాల వేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో యువత, విద్యార్థులు, నిరుద్యోగులకు అనేక హామీలు ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు.

“వంద రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు వెయ్యి రోజులు పూర్తవుతున్నాయి. అయినా ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్య పరిష్కారం కాలేదు, జాబ్ క్యాలెండర్ అమలు కాలేదు, యూత్ డిక్లరేషన్ హామీలు నెరవేరలేదు. యువతకు ఇచ్చిన మాట ఏమైంది? నిరుద్యోగులకు చూపించిన ఆశలు ఏమయ్యాయి?” అంటూ ప్రశ్నించారు.అధికారం కోసం అవగాహన లేకుండా ఇష్టానుసారంగా హామీలు ఇచ్చి ఇప్పుడు వాటిని అమలు చేయకుండా యువత, విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటలాడుతోందని ఆరోపించారు.రేవంత్ రెడ్డి తన భాషను మార్చుకోవాలని, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నాలు చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. “రేవంత్ రెడ్డి ఉపయోగిస్తున్న భాషను చూసి విద్యార్థులు, యువత కూడా అదే స్థాయిలో ప్రశ్నిస్తున్నారు. యువతను తక్కువ అంచనా వేయొద్దు” అని అన్నారు.దేశవ్యాప్తంగా యువత తమ హక్కుల కోసం పోరాడిన సందర్భాలను గుర్తుచేస్తూ, ప్రజాస్వామ్య గొంతును అణచివేయాలని ప్రయత్నించినా యువత ఉద్యమాలు ఆగవని స్పష్టం చేశారు.

“హామీలు అమలు చేయకపోతే బీఆర్ఎస్ పార్టీ పోరాటం మరింత ఉధృతం అవుతుంది. యువత, విద్యార్థుల పక్షాన చివరి వరకు నిలబడతాం అని ఇచ్చిన మాట నిలబెట్టుకునే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటాం అని ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి, జాబ్ క్యాలెండర్ అమలు చేయాలి, యూత్ డిక్లరేషన్ హామీలను నెరవేర్చాలి. లేకపోతే ప్రజా ఉద్యమం తీవ్రతరం అవుతుంది” అని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హెచ్చరించారు.

“హామీలు అమలు చేసే వరకు మా పోరాటం ఆగదు... యువతకు న్యాయం జరిగే వరకు మా అడుగులు వెనక్కి పడవు” అంటూ ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

ఈ నిరసన ర్యాలీలో విద్యార్థులు, యువజన నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో చంద్ర గౌడ్, మాజీ డీసీసీబీ వైస్ పట్నం మాణిక్యం, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, హకీం, మాజీ సీడీసీ చైర్మన్ లు కాసాల బుచ్చిరెడ్డి , విజేందర్ రెడ్డి, డాక్టర్ శ్రీహరి, మందుల వరలక్ష్మి , మనోహర్ గౌడ్, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు యువత నాయకులు శ్రవణ్ రెడ్డి, వాజిత్ పెద్ద ఎత్తున యువకులు విద్యార్థులు పాల్గొన్నారు .

జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న నూనావత్ రాజు

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 05 : జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రదానోత్సవం జిల్లా కలెక్టర్ కార్యాలయ (ఐడిఒసి) సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖాధికారి కే.రాము అధ్యక్షతన శనివారం ఘనంగా నిర్వహించారు. కోరుట్ల యస్.ఆర్.ఎస్.పి గడి ప్రాథమిక పాఠశాలలో 365 విద్యార్థుల సంఖ్యకు, పాఠశాల అభివృద్ధి, నాణ్యమైన విద్య అందించడం కోసం విశేషంగా కృషిచేయడం, ప్రభుత్వ పాఠశాలపై తల్లిదండ్రులు, ప్రజల్లో నమ్మకం పెంపొందించడం, విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచడం, విద్యా ప్రమాణాల మెరుగుదలకు చేసిన కృషిని గుర్తించిన జిల్లా విద్యాశాఖ నూనావత్ రాజును జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా ఎంపిక చేసింది. శనివారం నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, అడిషనల్ కలెక్టర్ రాజాగౌడ్, జిల్లా విద్యాధికారి కె.రాము, జడ్పీ డిప్యూటి సిఈవో నరేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ దినేష్ ల చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయులు నూనావత్ రాజు, మెమొంటో, ప్రశంసా పత్రం అవార్డు అందుకుని ఘన సన్మానం పొందారు. ఈ సందర్భంగా నూనావత్ రాజుకు ఆర్యుపిపి జిల్లా అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, యస్సి,యస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు నకుమల్ల నర్సయ్య, బిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శంకర్ బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాభిమానులు, తదితరులు అభినందనలు తెలిపారు.

కేరళ హైస్కూల్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 05 : కోరుట్ల పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో శనివారం భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ విద్యావేత్త డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 10,వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా మారి, వివిధ తరగతులలో బోధించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు తమ అనుభవాలను ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులతో పంచుకున్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని, విద్యార్థులకు నైతిక విలువలను అందిస్తూ వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు ప్రతిరోజూ ఎంత కష్టపడతారో ఈ కార్యక్రమం ద్వారా తెలుసుకున్నామని విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి సెలెన్ బారీ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయి నుంచే కష్టపడి చదివి తన లక్ష్యాన్ని సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులకు, గురువులకు, తాము చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.

పాఠశాల కరస్పాండెంట్ ఎం.ఏ.బారీ మాట్లాడుతూ, డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ 1888 సెప్టెంబర్ 05,న జన్మించి, గొప్ప విద్యావేత్తగా ఎదిగి, ఉపాధ్యాయ వృత్తితో తన ప్రస్థానాన్ని ప్రారంభించారని తెలిపారు. తన అసాధారణ ప్రతిభతో దేశ అత్యున్నత పదవైన భారత రాష్ట్రపతి పదవిని చేపట్టి దేశానికి విశేష సేవలందించారని పేర్కొన్నారు. తన పుట్టినరోజును ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలని ఆయన స్వయంగా సూచించడం ద్వారా ఉపాధ్యాయ వృత్తికి ఎనలేని గౌరవాన్ని తీసుకువచ్చారని అన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో ముందుకు సాగుతూ, ఎన్ని ఆటంకాలు ఎదురైనా ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా తన లక్ష్యాన్ని సాధించాలని ఆయన సూచించారు. తల్లిదండ్రులు, గురువులు, శ్రేయోభిలాషుల సహాయ సహకారాలను తీసుకుంటూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని విద్యార్థులకు సందేశమిచ్చారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.ఏ.బారీ, ప్రిన్సిపల్ శ్రీమతి సెలెన్ బారీ, చైర్మన్ ఎం.ఏ.హాది పాల్గొని, ఒక్కరోజు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాలలో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందిని శాలువాలతో ఘనంగా సత్కరించి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.ఏ.బారీ, ప్రిన్సిపల్ శ్రీమతి సెలెన్ బారీ, చైర్మన్ ఎం.ఏ.హాది, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న 'గంగుల రణధీర్'

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 05 : కోరుట్ల మండలం యూసుఫ్ నగర్ ఎంపీపీఎస్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేస్తున్న గంగుల రణధీర్ సేవలను గుర్తించి, విద్యాధికారులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డుకు ఎంపిక చేశారు. గత 24 సంవత్సరాల సర్వీస్ కాలంలో అయన విద్యారంగంలో వివిధ పాఠశాలల్లో ఉత్తమ సేవలందించినందులకు గాను ఉపాద్యాయ దినోత్సవ సందర్భంగా శనివారం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, అడిషనల్ కలెక్టర్ రాజగౌడ్, జిల్లా విద్యాధారి కె.రాము గంగుల రణధీర్ ను జిల్లా ఉత్తమ అవార్డుతో సత్కరించారు. గంగుల రణధీర్ గతంలో కోరుట్ల మండలంలోని ఎంపీపీఎస్ అల్లమయ్యగుట్ట, ఎంపీపీఎస్ సర్పరాజ్ పూర్, ప్రస్తుతం ఎంపీపీఎస్ మాదాపూర్ కాలనీ పాఠశాలల్లో ప్రధానోపాద్యాయులుగా బాధ్యతలు నిర్వర్తించి, విద్యారుల ఎన్రోల్మెంట్ ను గణనీయంగా పెంచి, సర్కారు బడులకు జీవం పోశారు. పాఠశాలల్లో విద్యార్థులకు వినూత్న పద్ధతుల్లో సులభంగా అర్థమయ్యేలా విషయాలవారి ప్లేవే మెథడ్ లో నాణ్యమైన విద్యాబోధనకు కృషి చేశారు. అలాగే జిల్లా, మండల రిసోర్స్ పర్సన్ గా, రీడ్, క్లిప్, క్లాప్స్, వర్క్ ఎక్స్పిరియన్స్, విద్యా వాలంటీర్, క్యూఐపీ, ఎల్ ఈపి, సీసీఈ, స్నేహ బాల, ఎఫ్ఎల్ఎన్, ఎఫ్ఎల్ఎస్ వంటి ఎన్నో శిక్షణలు ఉపాధ్యాయులకు అందించారు. ఈ సందర్భంగా గంగుల రణధీర్ మాట్లాడుతూ..ఈ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని, అవార్డు స్వీకరణతో తనపై మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. తన సేవలను గుర్తించిన జిల్లా, మండల విద్యాధికారులకు, ఉపాధ్యాయ సంఘ బాద్యులకు, ఉపాధ్యాయులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ కెరటం
TELANGANA KERATAM
తెలుగు దినపత్రిక
TELUGU DAILY NEWS PAPER
ఆదివారం 06 సెప్టెంబర్ 2026

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం

చౌదరిగూడలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

(తెలంగాణ కెరటం) ఘట్‌కేసర్: పోచారం 8వ డివిజన్ పరిధిలోని చౌదరిగూడ గ్రామంలో తెలంగాణ ప్రజా పాలనలో భాగంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఘట్‌కేసర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి పోచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కర్ర రాజేష్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా కర్ర రాజేష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేందుకు రేషన్ కార్డులు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రజల అవసరాలు, సమస్యలను గుర్తించి వారికి అండగా నిలవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని రాజేష్ పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మంచాల సుధాకర్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు కట్ట ఆంజనేయులు గౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ సెక్రటరీ బండ్లగూడ క్రాంతి గౌడ్, నాగేష్ గౌడ్, శ్రావణ్ నాయక్, నాగరాజు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

లిటిల్ జీనియస్ హైస్కూల్ లో టీచర్స్ డే వేడుకలు

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 05 : భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ విద్యావేత్త సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా కోరుట్ల పట్టణంలోని లిటిల్ జీనియస్ హైస్కూల్ లో శనివారం టీచర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు ఆటపాటలతో, ఉపన్యాసాలతో ఉపాధ్యాయుల గొప్పతనాన్ని వివరించారు. కొవ్వత్తిలాగా వెలుగుతూ అజ్ఞానాన్ని తొలగించి, విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు దారులు చూపుతారని, వారి త్యాగాలకు ఏమిచ్చినా వెలకట్టలేమని, ఉపాధ్యాయులను గౌరవించాలని కొనియాడుతూ, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బండి మహదేవ్ , హైస్కూల్ ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, ప్రైమరీ ప్రిన్సిపాల్ వినోద, ప్రీ-ప్రైమరీ ప్రిన్సిపాల్ సంధ్యారాణి, డైరెక్టర్ కొత్త రాజు, ఉపాధ్యాయులు ప్రమీల, సుధాకర్, మహేష్, నరేష్, జీవిత తదితరులు పాల్గొన్నారు.

బీడీ కార్మికుల జీవన భృతి 4016/- రూ"లు ప్రకటించాలి.

-అసెంబ్లీ సమావేశాలలో చర్చించాలని దుబ్బాక ఎమ్మెల్యే కి వినతిపత్రం

అందజేసిన సీఐటీయూ నాయకులు.

దుబ్బాక:సెప్టెంబర్05,(తెలంగాణ కెరటం)ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బీడీ కార్మికుల జీవన భృతి హామీ పై అసెంబ్లీలో చర్చించాలని కోరుతూ దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి గారికి సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం తెలంగాణ బీడీడసిగార్ వర్కర్స్ యూనియన్ సిద్ధిపేట జిల్లా ప్రధానకార్యదర్శి జి.భాస్కర్ మాట్లాడుతూ.. సోమవారం నుండి జరిగే అసెంబ్లీ సమావేశాలలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం బీడీ కార్మికుల జీవన భృతిని షరతులు లేకుండా బీడీ కార్మికులందరికీ ఇవ్వాలని,జీనవ భృతి 4016/- రూ"లకు పెంచాలనీ డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో సుమారు 7లక్షల మంది బీడీ కార్మికులు బీడీ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారనీ వీరిలో అధిక సంఖ్యలో మహిళా కార్మికులు ఉన్నారనీ అన్నారు 4లక్షల మంది బీడీ కార్మికులకు మాత్రమే జీవన భృతి అందుతున్నాయని.మరో 3 లక్షల మంది బీడీ కార్మికులకు జీవన భృతి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.బీడీ పరిశ్రమలో పని రోజులు తగ్గిపోవడం,తక్కువ కూలి,పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల కారణంగా బీడీ కార్మికుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయనీ ఆవేదన వ్యక్తం చేశారు.బీడీ కార్మికుల జీవన పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం రూ.4,016/-లు నెలకు జీవన భృతి వెంటనే అందించాలనీ అర్హులైన కార్మికుల దరఖాస్తులను వెంటనే స్వీకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ దుబ్బాక పట్టణ కన్వీనర్ కొంపల్లి భాస్కర్, లక్ష్మీనారాయణ, తుమ్మ రమేష్,రవి,కుమార్, భూమయ్య,లక్ష్మీ,గాయత్రీ, బాల్ నర్సవ్వ,రజిత, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లకు సహకరించాలి.

-ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కి వినతులు



దుబ్బాక:సెప్టెంబర్05,(తెలంగాణ కెరటం)వర్షాకాలంలో పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంతో పాటు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారిని కలిసి వినతిపత్రం అందజేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వారు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ని కోరారు.ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్లు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్లు చింత రాజు, కూర వేణు,నల్ల శ్రీనివాస్, పలువురు పాల్గొన్నారు.

రామక్కపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బొప్పాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

-సర్పంచ్ భాను ప్రసాద్ విజ్ఞప్తితో

150 మందికి పైగా ఓపీ సేవలు

-బీపీ, షుగర్, మలేరియా, డెంగ్యూ పరీక్షలు..

ఉచితంగా మందుల పంపిణీ

దుబ్బాక:సెప్టెంబర్05,(తెలంగాణ కెరటం)బొప్పాపూర్ గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా బొప్పాపూర్ సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్ విజ్ఞప్తి మేరకు రామక్కపేట పీహెచ్‌సీ వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం బొప్పాపూర్‌లో సీజనల్ వ్యాధులపై ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో జ్వరం, జలుబు వంటి సీజనల్ ఇన్ఫెక్షన్లతో బాధపడుతున్న గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్ పరీక్షలతో పాటు మలేరియా, డెంగ్యూ పరీక్షలు కూడా చేశారు. వైద్యుల సూచనల మేరకు అవసరమైన మందులను శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఉచితంగా అందజేశారు.
ఈ సందర్భంగా సుమారు 150 మందికి పైగా ఓపీ సేవలు అందించారు. గ్రామ ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే వైద్యులను సంప్రదించాలని వైద్య సిబ్బంది సూచించారు.వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన రామక్కపేట పీహెచ్‌సీ వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సిబ్బందికి సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజల ఆరోగ్యానికి అవసరమైన వైద్య సేవలు అందించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొనాపురం పద్మ, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ 1000రోజుల ధగా పై బి.ఆర్.ఎస్ పోరుబాట....

రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడా..... బాల్క సుమన్

తెలంగాణ కెరటం మంచిర్యాల జిల్లా ప్రతినిధి రాం వేణు....
మంచిర్యాల జిల్లాలో బి.ఆర్.ఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ర్యాలీ అనంతరం
కార్యక్రమాన్ని ఉద్దేశించి చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మాట్లాడుతూ..1000రోజుల కాంగ్రెస్ పాలనలో విద్యార్థులను నమ్మించి ఓట్లు వేయించుకొని ఈరోజు కాంగ్రెస్ కు అధికారం కట్టబెట్టాక ఒడ్డెక్కేదాకా ఓడ మల్లన్న ఒడ్డెక్కినాకా బోడ మల్లన్న అనే విధంగా ఈ పాలన ఉంది అన్నారు,
అధికారం లోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ ఒకే సంవత్సరము లో 2లక్షల ఉద్యోగాలు ఇస్తానని మాయ మాటలు చెప్పి కేవలం 16978 ఉద్యోగాలు మాత్రమే ఇచ్చి చేతులు దులిపేసుకున్నది అన్నారు.
ఈ కాంగ్రెస్ 1000 రోజుల పాలనలో విద్యార్థులు నానా గోసలు పడుతున్నారని , వారికి ఇవ్వాల్సిన 10వేల కోట్ల ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు ఇవ్వకుండా ప్రభుత్వం వారిని అనేక ఇబ్బందులు పెడుతుంది అని అన్నారు,
అధికారం లోకి రాక ముందు ఢిల్లీ లోని పెద్ద లీడర్ లను హైదరాబాద్ అశోక్ నగర్, సెంటర్ కి రప్పించి నిరుద్యోగులకు మాయ మాటలు చెప్పి అధికారం వచ్చాక వారు నోటిఫికేషన్ లు అడిగితే ఎండ్రిన్ త్రాగండి అని అనడం ఈ ప్రభుత్వం యొక్క కుసంస్కారానికి నిలువెత్తు నిదర్శనం అన్నారుకాంగ్రెస్ అధికారం లోకి రాకముందు నిరుద్యోగులకు ప్రతి నెల 4000 నిరోద్యోగ భృతి ఇస్తానని నయవంచన చేసి ఇప్పటి కి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని మండిపడ్డారు,
అందుకే ఈ రైతులను నీలాంటి రాక్షస ప్రభుత్వం నుండి కాపాడడానికి ఉద్యమ నాయకులు ఖజ= గారీ నాయకత్వం లో రైతుల కోసం దీ=ూ పార్టీ మరో పోరాటానికి కూడా వెనకడుగు వేసే ప్రసక్తే లేదు అని ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బాల్క సుమన్ హెచ్చరించారు,ఈరోజు పాలిటెక్నిక్ విద్యార్థులకు అక్కరలేని + ూ 97 ని తీసుకచ్చి విద్యార్థులతో వారి భవిష్యత్ తో చెలగాటం ఆడుతుంది అని వారి భాదను పట్టించుకునే నాదుడే లేదని అన్నారు, అందుకే వెంటనే ప్రభుత్వం ఫీజ్ రియంబర్స్ మెంట్ బకాయిలు, +.97 రద్దు, 2లక్షల ఉద్యోగాలు ఇచ్చేంత వరకు దీ=ూ పార్టీ ఈ ప్రభుత్వం పై పోరాటం చేస్తుందని బాల్క సుమన్ హెచ్చరించారు,
ఈ కార్యక్రమం లో దీ=ూం రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్, మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావ్, రాష్ట్ర నాయకులు విజిత్ రావ్, దీ=ూం జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్, బోరిగం వెంకటేష్, బట్టు రాజ్ కుమార్, తోట సురేందర్, కనకం రవీందర్, పల్లె నర్సింగ్,బెల్లం అశోక్, సీపెల్లి సాగర్ మరియు వివిధ కళాశాల విద్యార్థులు వందల సంఖ్యలో పాల్గొన్నారు.

కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు.....

విద్యార్థులే ఉపాధ్యాయులుగా...కరెస్పాండెంట్

రాం వేణు.......

తెలంగాణ కెరటం మంచిర్యాల జిల్లా ప్రతినిధి రాం వేణు....మంచిర్యాల జిల్లాలో సెప్టెంబర్ 5 సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం లాగానే ఈ విద్యా సంవత్సరం కూడా జిల్లాలోని అన్నీ పాఠశాలల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకున్నారు.మందమర్రి పాత బస్టాండ్ లోని హైదరాబాద్ కృష్ణవేణి పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయుల పాత్ర పోషించారు. విద్యార్థులు చక్కగా ముస్తాభై పాఠశాలకు వచ్చి విద్యార్థులకు ఉత్సాహంగా పాఠాలు చెబుతూ వారి ప్రతిభను ప్రదర్శించారు. ఎవరైతే చక్కగా పాఠలు చెప్పారో వారికి న్యాయనిర్ణేతలు మార్కులు వేసి మొదటి మూడు స్థానాలను నిర్ణయించారు, వారికి పాఠశాల కరెస్పాండంట్ మరియు ప్రిన్సిపాల్ గుణవతి లు బహుమతి ప్రధానం చేశారు అనంతరం ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు కరెస్పాండంట్ రాం వేణు షాలువ కప్పి సన్మానం చేశారు. విద్యార్థులు కూడా వారికి విద్యాబుద్ధులు చెపుతున్న గురువులకు చిన్న జ్ఞాపికను ఇచ్చి వారి గురు భక్తిని చాటుకున్నారు
ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గుణవతి, రాం తిరుమల, శ్రీజ, షరీనా, రీటారాని, స్పందన, శివాని, రజిత,వాని శ్రీనివాస్, వెంకటస్వామి, కృష్ణమోహన్, సతీష్, సాహిత్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలు జయప్రద చేయండి

రాష్ట్ర నాయకుడు సుతారి రాములు పిలుపు

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 05 : కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో నేడు ఆదివారం జరిగే ఏఐటియుసి రాష్ట్ర నాలుగవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర నాయకుడు సుతారి రాములు కార్మికులకు పిలుపునిచ్చారు. కోరుట్ల మున్సిపల్ కార్మికులతో శనివారం రోజున బహిరంగ సభ వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో మున్సిపాలిటీలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకు 26000 రూపాయలు ఇవ్వాలని కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని, తదుపరి నెలకు కనీస టెన్షన్ 10000 రూపాయల చొప్పున ఇవ్వాలని, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ కట్టించి ఇవ్వాలని, తదితర అంశాలు కరీంనగర్లో 6 7 8 తేదీలలో రాష్ట్ర మహాసభలలో చర్చించి సంస్థ దృష్టికి భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన చేస్తామని, రాష్ట్ర నలుమూలల నుండి వేలాదిమంది కార్మికులు వస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాయికుమార్, నవీన్, సాయినాథ్, శ్రీకాంత్, సుగుణ, తేద్దు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

విద్యతో నైపుణ్యం.. విలువలతో వికాసం..

వి ఐ హెచ్ ఈ ఆధ్వర్యంలో ఘనంగా

ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

దేశభక్తి క్రమశిక్షణ సేవా దృక్పథంతో కూడిన

సమగ్ర వ్యక్తిత్వ వికాసమే వీఐ హెచ్ ఈ లక్ష్యం

ఉచిత ఎంఎస్ ఆఫీస్ శిక్షణ పూర్తి చేసుకున్న

వారికి దేవకి వాసుదేవరావు సర్టిఫికెట్ల ప్రధానం

ఖమ్మం, సెప్టెంబర్ 5 (తెలంగాణ కెరటం): ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని వివేకానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ (వి ఐ హెచ్ ఈ) ఖమ్మం ఆధ్వర్యంలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వి ఐ హెచ్ ఈ ద్వారా నిర్వహించిన ఉచిత వృత్తి విద్యా నైపుణ్య శిక్షణలో భాగంగా ఎమ్మెస్ ఆఫీస్ కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన శిక్షణార్థులకు వి ఐ హెచ్ ఈ వ్యవస్థాపకులు దేవకి వాసుదేవ రావు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా దేవకి వాసుదేవ రావు మాట్లాడుతూ వి ఐ హెచ్ ఈ ద్వారా కేవలం ఉచిత వృత్తి విద్యా నైపుణ్య శిక్షణ అందించడమే కాకుండా, యువతలో విలువలతో కూడిన జీవన విధానం, దేశభక్తి, దైవభక్తి, సేవా దృక్పథం, క్రమశిక్షణ, యోగ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. విద్యతో పాటు విలువలు, నైపుణ్యాలతో పాటు బాధ్యతాయుతమైన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అదేవిధంగా స్వదేశీ వస్తువుల వినియోగంపై అవగాహన కల్పిస్తూ, ప్రతి ఒక్కరూ స్వదేశీ ఉత్పత్తులను వినియోగించడం ద్వారా దేశీయ పరిశ్రమలకు ప్రోత్సాహం అందించి, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వాసుదేవ రావు సూచించారు.ఉచిత శిక్షణ పొంది సర్టిఫికెట్లు అందుకున్న శిక్షణార్థులు మాట్లాడుతూ వి ఐ హెచ్ ఈ అందిస్తున్న ఉచిత శిక్షణ తమ జీవితాల్లో మంచి మార్పును తీసుకువచ్చిందని, వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవడంతో పాటు అనేక అంశాలు అవగాహన కల్పిస్తూ వ్యక్తిత్వ వికాసానికి కూడా ఈ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ఇంత గొప్ప అవకాశాన్ని కల్పిస్తున్న సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో వీఐ హెచ్ ఈ అధ్యక్షులు జయంత్ పటేల్, ప్రధాన కార్యదర్శి గన్నవరపు చంద్రశేఖర్, కారవది శ్రీనివాస్, శిక్షకులు కళ్యాణి, భవాని, ఎమ్మెస్ ఆఫీస్ బ్యూటిషియన్ శిక్షణ పొందుతున్న శిక్షణార్థులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ కెరటం
TELANGANA KERATAM
తెలుగు దినపత్రిక
TELUGU DAILY NEWS PAPER
ఆదివారం 06 సెప్టెంబర్ 2026

కేసీఆర్ ఇచ్చిన జాబ్ లకు,కట్టిన ఫ్లైఓవర్లకు రిబ్బన్లు కట్ చేస్తూ 'రిబ్బన్ రెడ్డి' గా మారిన రేవంత్ రెడ్డి

తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 5 :ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వారిని నిలువునా మోసం చేసిందని బాల్కొండ శాసనసభ్యులు, వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గ పరిధిలోని భీమ్‌గల్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థి, నిరుద్యోగ సదస్సు లో ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అంతకు ముందు భీమ్‌గల్‌లో విద్యార్థులు,యువతీ యువకులు వేలాదిగా తరలివచ్చి చేపట్టిన భారీ బైక్ ర్యాలీ విజయవంతం కావడంపై ఆయన యువతకు, పార్టీ శ్రేణులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

గత పదేళ్ల కేసీఆర్ పాలనలో బాల్కొండ నియోజకవర్గంలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని ప్రశాంత్ రెడ్డి వివరించారు. నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 2 నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, 3 ప్రభుత్వ జూనియర్ కళాశాలలను మంజూరు చేయించి పేద విద్యార్థులకు ఉన్నత విద్యను చేరువ చేశామని తెలిపారు. భీమ్‌గల్, మోర్తాడ్ వంటి కేంద్రాల్లో 'న్యాక్' (ఎన్ ఎ సి) ద్వారా యువతకు ఉచిత సాంకేతిక శిక్షణ ఇప్పించి నైపుణ్య ధ్రువీకరణ పత్రాలతో పాటు ప్రైవేట్ రంగంలో ఉద్యోగావకాశాలు కల్పించామని పేర్కొన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగ అభ్యర్థుల కోసం నియోజకవర్గంలో ఉచిత కోచింగ్ శిబిరాలు నిర్వహించి, నాణ్యమైన స్టడీ మెటీరియల్ అందించామని గుర్తుచేశారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మొత్తం 2,32,328 ఉద్యోగాలకు ఆర్థిక శాఖ అనుమతులు రాగా, 2,02,735 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేశామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అందులో 1,60,083 ప్రభుత్వ ఉద్యోగాలను కేసీఆర్ ప్రభుత్వం విజయవంతంగా భర్తీ చేసిందని, మరో 42,652 పోస్టులకు రాత పరీక్షల వరకు ప్రక్రియను పూర్తి చేసిందన్నారు.

అధికారంలోకి రాగానే 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. ఇటీవల అసెంబ్లీ 8వ సెషన్‌లో ఎమ్మెల్యే కేటీఆర్ అడిగిన ప్రశ్నకు (నం. 1649) స్వయంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇచ్చిన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. అందులో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 31,798 పోస్టులకు 16 నోటిఫికేషన్లు ఇచ్చి అందులో కాంగ్రెస్ నోటిఫికేషన్ల ద్వారా భర్తీ చేసింది కేవలం 16,978 ఉద్యోగాలు మాత్రమేనని అసెంబ్లీ సాక్షిగా బట్టి సమాధానం ఇచ్చారన్నారు.

ప్రభుత్వం భర్తీ చేసినట్లు చూపుతున్న 67,763 పోస్టులలో.. ఏకంగా 50,785 ఉద్యోగాలు గత బీఆర్ఎస్ ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇచ్చి నియామక ప్రక్రియ పూర్తి చేసినవేనని దీనివల్ల స్పష్టమవుతోందని పేర్కొన్నారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల వీడియోలను ఎల్ఈడీ స్క్రీన్‌పై ప్రదర్శిస్తూ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ ఎండగట్టారుకళాశాలలకు వెళ్లే ప్రతి యువతికి ఉచిత ఎలక్ట్రిక్ స్కూటర్ ఇస్తామని ప్రియాంక గాంధీ సమక్షంలో రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించి, నేడు ఒక్క విద్యార్థినికి కూడా ఇవ్వకుండా విస్మరించారు.ఉన్నత విద్యాభ్యాసం, ల్యాప్‌టాప్‌లు, ఐపాడ్‌ల కొనుగోలుకు ప్రతి విద్యార్థికి రూ. 5 లక్షల బ్యాంక్ గ్యారెంటీ విద్యా భరోసా కార్డు ఇస్తామని భట్టి విక్రమార్క, రేవంత్ రెడ్డి సంతకాలతో గ్యారెంటీ కార్డులు పంపిణీ చేసి, అధికారంలోకి వచ్చాక దాన్ని తుంగలో తొక్కారు.గత మూడు విద్యా సంవత్సరాలుగా రూ. 12 వేల కోట్ల బకాయిలు విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థుల సర్టిఫికెట్లు నిలిపివేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే బకాయిలు చెల్లించకపోతే విద్యా సంస్థలు మూతపడి పేద విద్యార్థుల చదువులు ఆగిపోతాయని హెచ్చరించారు.మండలానికి ఒక "తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్" ఏర్పాటు చేస్తామన్న హామీ అటకెక్కిందని, యూత్ డిక్లరేషన్‌లో ప్రకటించిన 10వ తరగతి పాసైన వారికి రూ. 10 వేలు, ఇంటర్‌కు రూ. 25 వేలు, డిగ్రీకి రూ. 50 వేలు, పీజీకి రూ. 1 లక్ష, పీహెచ్‌డీ పూర్తిచేసిన వారికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం హామీలను పూర్తిగా గాలికొదిలేశారని దుయ్యబట్టారు.చదువుకుని ఉద్యోగం లేని యువతకు నెలకు రూ. 4,000 నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పటివరకు ఒక్క పైసా కూడా ఇవ్వలేదని వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఈ లెక్కన రేవంత్ సర్కార్ ఇప్పటికే ఒక్కో నిరుద్యోగికి రూ. 1,32,000 బాకీ పడిందని తెలిపారు. గతంలో రాహుల్ గాంధీ అశోక్ నగర్ వచ్చి 2 లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామని ప్రకటించిన హైదరాబాద్‌లోని అశోక్‌నగర్ చౌరస్తాలోనే.. నేడు న్యాయమైన ఉద్యోగాల కోసం ఆందోళన చేస్తున్న నిరుద్యోగ యువతపై పోలీసులు దారుణంగా లాఠీచార్జీలు చేసి జైళ్లకు పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పాలిటెక్నిక్ విద్యార్థుల అవకాశాలను దెబ్బతీసేలా ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 69ని వెంటనే రద్దు చేయాలని, విద్యార్థులపై నిర్బంధాన్ని విడనాడాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ ప్రాజెక్టులు, వ్యవసాయం, విద్యుత్ రంగాన్ని కాంగ్రెస్ సర్కార్ నాశనం చేసిందని మండిపడ్డారు. గతంలో కేసీఆర్ హయాంలో రెప్పపాటు కోత లేకుండా నిరంతర విద్యుత్ అందగా, నేడు మళ్లీ పల్లెల్లో, పొలాల్లో ఇన్వర్టర్లు, మోటార్ల కష్టాలు మొదలయ్యాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కక్షసాధింపు చర్యలతో గోదావరి జలాలను ఒడిసిపట్టకుండా సదర్మట్, ఎల్లంపల్లి, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల ద్వారా నీటిని కిందికి వదిలేస్తూ ఆంధ్రప్రదేశ్‌కు తరలిపోయేలా చేస్తున్నారని విమర్శించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో మెనూ సక్రమంగా అమలు కాక, పురుగుల అన్నం తిని విద్యార్థులు రోజూ ఆస్పత్రుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి పాలన చంద్రబాబు నాయుడు డైరెక్షన్‌లో సాగుతోందని, అందుకే ఆయనకు 'రేవంత్ రెడ్డి' అని కాకుండా కేసీఆర్ కట్టిన నిర్మాణాల రిబ్బన్లు కట్ చేయడం తప్ప ఏమీ తెలియని 'రిబ్బన్ రెడ్డి' అనే పేరు సరిగ్గా సరిపోతుందని ఎద్దేవా చేశారు.

సదస్సు తీర్మానాలు డిమాండ్లు:సదస్సులో హాజరైన వేలాది మంది విద్యార్థులు, యువత చేతులెత్తి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కింది డిమాండ్లను ఏకగ్రీవంగా ఆమోదించారు:

కాంగ్రెస్ హామీ ఇచ్చిన ప్రకారం మూడేళ్ల కాలానికి గాను తక్షణమే 6 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వాలి.

అధికారిక జాబ్ క్యాలెండర్‌ను తక్షణమే విడుదల చేయాలి.

నిరుద్యోగ యువతకు నెలకు రూ. 4,000 చొప్పున ఇప్పటివరకు పేరుకుపోయిన రూ. 1,32,000 బకాయిలను వెంటనే చెల్లించి, భృతిని నిరంతరం కొనసాగించాలి.

ప్రైవేట్ సంస్థల్లో స్థానిక యువతకు 75 శాతం రిజర్వేషన్లు కల్పించే చట్టాన్ని అమలు చేయాలి.

యూత్ కమిషన్ ఏర్పాటు చేసి స్వయం ఉపాధి కోసం ఒక్కొక్కరికీ రూ. 10 లక్షల వడ్డీలేని రుణాలు మంజూరు చేయాలి.

విద్యార్థినులకు తక్షణమే ఉచిత ఎలక్ట్రిక్ స్కూటీలు, విద్యార్థులందరికీ రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డులు పంపిణీ చేయాలి.

పెండింగ్‌లో ఉన్న రూ. 12,000 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.

బాసర తరహాలో మరో 4 నూతన ట్రిపుల్ ఐటీలను ఏర్పాటు చేసి, విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, లెక్చరర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే జీవో 69ని తక్షణమ ఉపసంహరించుకోవాలి.ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఏకమై పోరాడి కేంద్ర మంత్రులనే గద్దె దించిన చరిత్ర దేశ యువతకు ఉందని, జెన్-జీ యువత ఆగ్రహాన్ని రేవంత్ సర్కార్ తక్కువ అంచనా వేయవద్దని హెచ్చరించారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో యువతే ఏకమై రేవంత్ రెడ్డికి రాజకీయ రిటైర్మెంట్ ఇచ్చి ఇంటికి పంపడం ఖాయమని శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యార్థులు, నిరుద్యోగుల హక్కుల సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ అండగా నిలబడి పోరాటాన్ని ఉధృతం చేస్తుందని పునరుద్ఘాటించారు.

గుమ్మడిదలలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతన్న పోరుబాట..

తెలంగాణ కెరటం సెప్టెంబర్ 05 గుమ్మడి దల మున్సిపాలిటీ పటాన్ చెరువు ప్రతినిధి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన వెయ్యి రోజుల పాలనలో వ్యవసాయ రంగం విధ్వంసం కావడంతోపాటు రైతన్న పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని పటాన్ చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం 420 మోసాల పైన బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన పోరు బాటలో భాగంగా శనివారం గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన రైతన్న పోరు బాట కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంలో విప్లవత్మక మార్పులు తీసుకొని రావడంతో పాటు రైతుని రాజు చేస్తానంటూ ప్రగల్బాలు పలికి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. రైతుబంధు, రైతు బీమా వంటి విప్లవాత్మక పథకాలకు చరమగీతం పాడడంతో పాటు కనీస మద్దతు ధర అందించక రైతన్న పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు.

కేసీఆర్ హయాంలో గ్రామాల సమగ్ర అభివృద్ధి

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 14 సంవత్సరాలు పోరాడిన కేసీఆర్.. రాష్ట్రంలోని మారుమూల గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ఆయన పేర్కొన్నారు.మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించడంతో పాటు రైతులకు రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్ అందించి వ్యవసాయ రంగానికి అండగా నిలిచిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు విద్యుత్ సమస్యల కారణంగా పొలాల్లో మోటార్లు ఆన్ చేసేందుకు వెళ్లిన రైతులు పాముకాట్లకు, ఇతర ప్రమాదాలకు గురైన ఘటనలు ఉన్నాయని, ఆ పరిస్థితులను మార్చేందుకు 24 గంటల విద్యుత్ సరఫరా తీసుకొచ్చిన మహోన్నత నాయకుడు కెసిఆర్ అని గుర్తు చేశారు.

22ఏ పేరుతో రైతులను వేధించడం సరికాదు

ప్రస్తుతం జిన్నారం, గుమ్మడిదల తదితర ప్రాంతాల్లో వ్యవసాయ భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఎమ్మెల్యే జిఎంఆర్ ఆరోపించారు. రైతుల భూములను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టి వారిని మానసికంగా, ఆర్థికంగా వేధించడం తగదన్నారు.రైతుల భూముల విషయంలో జరుగుతున్న పరిణామాలపై ప్రభుత్వం తక్షణమే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై బాధ్యత వహించి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పదవి నుంచి తప్పుకోవాలని, లేకపోతే ముఖ్యమంత్రి ఆయనను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

రైతుల భూములను కాపాడేందుకు పోరాటం

ప్రభుత్వ భూములు అసైన్డ్ భూములు పరిశ్రమల కోసం కేటాయించిన భూముల విషయంలోనూ అనేక సమస్యలు ఉన్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతుల భూముల విషయంలో అక్రమాలు మధ్యవర్తుల జోక్యం ఉంటే వాటిపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్లు నిర్మించాల్సిన ప్రభుత్వం, ఉన్న భూములపైనే వివాదాలు సృష్టించడం సరికాదన్నారు. రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, పేదలు సహా అన్ని వర్గాలను ప్రభుత్వం మోసం చేస్తోందని విమర్శించారు.

రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు

రైతులు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని.. బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం పోరాడుతుందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఎస్సీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి మాజీ కార్పొరేటర్లు సఫన్ దేవ్ మెట్టు కుమార్ యాదవ్ సీనియర్ నాయకులు కోలన్ బాల్ రెడ్డి జిన్నారం వెంకటేశం గౌడ్ మున్సిపల్ చైర్మన్లు సుష్మ గణేష్ జనార్ధన్ వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్ ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి కొండనాగుల తవిటి అశోక్ పునరాగమనం.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 5): అనివార్య కారణాల వల్ల సస్పెన్షన్‌కు గురైన నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలం కొండనాగుల గ్రామానికి చెందిన యువ నాయకులు తవిటి అశోక్ పై విధింపబడిన సస్పెన్షన్‌ను కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం రద్దు చేసింది. దీంతో టిపిసిసి ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సమక్షంలో శనివారం అశోక్కి పార్టీ కండువా కప్పి, కాంగ్రెస్ కుటుంబంలోకి ఆప్యాయంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా తవిటి అశోక్ మాట్లాడుతూ నాయకులందరి సహకారంతో అచ్చంపేట నియోజకవర్గంలోని బల్మూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సంక్షేమానికి మరింత పునరంకితమై పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఽ కార్యకర్తలు:

మండల ఽ నియోజకవర్గ నాయకులు,బల్మూర్ మండల ఉపాధ్యక్షులు మషన్న, సీనియర్ నాయకులు గులాం, బాలరాజు, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి గందు ఆనంద్ గౌడ్,స్థానిక ప్రజాప్రతినిధులు ఽ నాయకులు, మాజీ గ్రామ అధ్యక్షులు బుచ్చయ్య, వార్డు సభ్యులు బుచ్చయ్య, మూడవత్ చిట్టి, నారాయణ, నిరంజన్, బల్మూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తగురం మహేష్, బల్మూర్ మండల యూత్ ఉపాధ్యక్షులు. రాసమొల్ల మహేష్ సాయిని మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి గోరేటి శివ, రోడ్డ మహేష్, చందన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయులకు సన్మానం

తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 5 : నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం పాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రోజు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ వసంత ఆధ్వర్యంలో ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగినది. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సేవలను గుర్తించి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల అభివృద్ధికి కృషిచేసి బావి భారత పౌరులను తయారు చేయాలని ,సమాజంలో దిశా నిర్దేశం చేసే వ్యక్తులని తయారు చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాలరావు ఉపాధ్యాయులు మహేష్ కుమార్ ,చంద్రశేఖర్, రాజేందర్ ,జయశ్రీ ,త్రివేణి, మమత, రాజేశ్వరి, శ్రీ వేణి, నచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయులకు సన్మానం

తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 5 : నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం పాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రోజు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ వసంత ఆధ్వర్యంలో ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగినది. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సేవలను గుర్తించి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల అభివృద్ధికి కృషిచేసి బావి భారత పౌరులను తయారు చేయాలని ,సమాజంలో దిశా నిర్దేశం చేసే వ్యక్తులని తయారు చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాలరావు ఉపాధ్యాయులు మహేష్ కుమార్ ,చంద్రశేఖర్, రాజేందర్ ,జయశ్రీ ,త్రివేణి, మమత, రాజేశ్వరి, శ్రీ వేణి, నచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘించిన బేకరీలకు జరిమానా.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 5):నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని బేకరీలో శనివారం అచ్చంపేట మున్సిపల్ అధికారులు ముమ్మర తనిఖీలు నిర్వహించారు. అపరిశుభ్రత ఆహార పదార్థాల నిర్వహణలో లోపాలు వ్యర్థాలు 120 గ్రాముల లోపు మైక్రాన్ కవర్లను గుర్తించారు. మంజునాథ్ బేకరీ కి వెయ్యి రూపాయలు, గోల్డెన్ బేకరీ కి వెంకటేశ్వర బేకరీ కి 2500, చొప్పున జరిమానా విధించారు ఈ వివరాలను అచ్చంపేట మున్సిపాలిటీ ఇన్స్పెక్టర్ గణేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

రెడ్డి సంఘాల ఐక్యతతో హక్కుల సాధనకు కృషి చేయాలి

తెలంగాణ కెరటం సెప్టెంబర్ 5తాడ్వాయి ప్రతినిధి ఐకమత్యంతో ముందుకు సాగి తమ హక్కులను సాధించుకోవాలని తాడ్వాయి మండల రెడ్డి కమిటీ అధ్యక్షుడు పొద్దుటూరి నవీన్‌రెడ్డి పిలుపునిచ్చారు.శనివారం తాడ్వాయి మండల కేంద్రంలో నిర్వహించిన రెడ్డి సంఘాల నెలవారీ మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల మంగళవారం చలో హైదరాబాద్--ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న నిరసన దీక్షకు మండలంలోని రెడ్డి సంఘాల సభ్యులు స్వచ్ఛందంగా తరలిరావాలని కోరారు. నిరసన దీక్షకు హాజరయ్యే సభ్యులు తమ పేర్లను ఆయా గ్రామాల రెడ్డి సంఘాల అధ్యక్షులకు అందజేయాలని సూచించారు. గ్రామ అధ్యక్షులు తమ గ్రామం నుంచి వచ్చే సభ్యుల పూర్తి జాబితాను మండల కమిటీకి అందించి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

అనంతరం మండలంలోని వివిధ గ్రామాల్లో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. పల్లె గ్రామాల్లో రెడ్డి సంఘాల ఐక్యతను మరింత బలోపేతం చేసుకుని, సంఘం హక్కుల సాధనకు సమష్టిగా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పొద్దుటూరి నవీన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ఏనుగు రమేష్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బొక్క ప్రతాప్‌రెడ్డి, జిల్లా సలహాదారు ఏనుగు మోహన్‌రెడ్డి, కార్యదర్శి పులగం రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జంగం నరేందర్‌రెడ్డి, డైరెక్టర్లు, మండల సలహాదారు నిమ్మల రాజు, ఎంగ్రాయిల్ రామిరెడ్డి మండల కమిటీ సలహా తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ కెరటం
TELANGANA KERATAM
తెలుగు దినపత్రిక
TELUGU DAILY NEWS PAPER
ఆదివారం 06 సెప్టెంబర్ 2026

విద్యతో నైపుణ్యం.. విలువలతో వికాసం..

వి ఐ హెచ్ ఈ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

దేశభక్తి క్రమశిక్షణ సేవా దృక్పథంతో కూడిన సమగ్ర వ్యక్తిత్వ వికాసమే వీఐ హెచ్ ఈ లక్ష్యం

ఉచిత ఎంఎస్ ఆఫీస్ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి దేవకి వాసుదేవరావు సర్టిఫికెట్ల ప్రధానం

ఖమ్మం, సెప్టెంబర్ 5 (తెలంగాణ కెరటం): ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ (వి ఐ హెచ్ ఈ) ఖమ్మం ఆధ్వర్యంలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వి ఐ హెచ్ ఈ ద్వారా నిర్వహించిన ఉచిత వృత్తి విద్యా నైపుణ్య శిక్షణలో భాగంగా ఎమ్మెస్ ఆఫీస్ కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన శిక్షణార్థులకు వి ఐ హెచ్ ఈ వ్యవస్థాపకులు దేవకి వాసుదేవ రావు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా దేవకి వాసుదేవ రావు మాట్లాడుతూ వి ఐ హెచ్ ఈ ద్వారా కేవలం ఉచిత వృత్తి విద్యా నైపుణ్య శిక్షణ అందించడమే కాకుండా, యువతలో విలువలతో కూడిన జీవన విధానం, దేశభక్తి, దైవభక్తి, సేవా దృక్పథం, క్రమశిక్షణ, యోగ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. విద్యతో పాటు విలువలు, నైపుణ్యాలతో పాటు బాధ్యతాయుతమైన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.అదేవిధంగా స్వదేశీ వస్తువుల వినియోగంపై అవగాహన కల్పిస్తూ, ప్రతి ఒక్కరూ స్వదేశీ ఉత్పత్తులను వినియోగించడం ద్వారా దేశీయ పరిశ్రమలకు ప్రోత్సాహం అందించి, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వాసుదేవ రావు సూచించారు.ఉచిత శిక్షణ పొంది సర్టిఫికెట్లు అందుకున్న శిక్షణార్థులు మాట్లాడుతూ వి ఐ హెచ్ ఈ అందిస్తున్న ఉచిత శిక్షణ తమ జీవితాల్లో మంచి మార్పును తీసుకువచ్చిందని, వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవడంతో పాటు అనేక అంశాలు అవగాహన కల్పిస్తూ వ్యక్తిత్వ వికాసానికి కూడా ఈ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ఇంత గొప్ప అవకాశాన్ని కల్పిస్తున్న సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వీఐ హెచ్ ఈ అధ్యక్షులు జయంత్ పటేల్, ప్రధాన కార్యదర్శి గన్నవరపు చంద్రశేఖర్, కారవది శ్రీనివాస్, శిక్షకులు కళ్యాణి, భవాని, ఎమ్మెస్ ఆఫీస్ బ్యూటిషియన్ శిక్షణ పొందుతున్న శిక్షణార్థులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమముగా బిల్లుడు దుంగల రవాణా వాహనం పట్టివేత

రఘునాథపాలెం (తెలంగాణ కెరటం): ఇల్లందు టూ ఆంధ్ర వెళ్లుచున్న వాహనం రఘునాథపాలెం వద్ద నైట్ పెట్రోలింగ్ చేస్తున్న ఫారెస్ట్ పార్టీని గమనించి తప్పించుకొనే క్రమంలో వేగముగా వెలుతు రఘునాథపాలెం గ్రామము వద్ద రోడ్ ప్రక్క కల్వర్ట్ ను డీకొని ఆగిపోయింది. అట్టి వాహనం ను, దానిలోని బిల్లుడు 18 దుంగలను ఫారెస్ట్ డిఆర్ఓ సాల్మన్ రాజు నైట్ డ్యూటీ పార్టీ స్వాదీనం చేసుకొని ఆఫీస్ కు తరలించి కేసు నమోదు చేసినారు. పట్టుకున్న కలప విలువ 50,000/--- వచ్చినది. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు గా. ఉపేంద్రయ్య, అఫ్జాల్, శ్రీనివాస్, బీట్ ఆఫీసర్లు ఎల్ రాంబాబు, ఏ వెంకటరమణ, మానుసింగ్, భీము, కిరణ్, సైదా లు పాల్గొన్నారు.

మందమర్రి బి.ఆర్.ఎస్ యూత్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ......

తెలంగాణ కెరటం మంచిర్యాల జిల్లా ప్రతినిధి రాం వేణు...మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు చెన్నూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అధ్యక్షతనఈ రోజు క్యాతనపల్లిలోని బాల్క సుమన్ నివాసం వద్ద నిర్వహించనున్న యూత్, విద్యార్థి, సోషల్ మీడియా సమావేశానికి మందమర్రి పట్టణనికి చెందిన బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు మందమర్రి పట్టణం పాత బస్టాండ్ జయశంకర్ చౌరస్తా నుండి బీఆర్ఎస్ పార్టీ యువజన, విద్యార్థి, సోషల్ మీడియా నాయకులు భారీ బైక్ ర్యాలీతో వెళ్లారు.ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు సూరిబాబు, మేడిపల్లి సంపత్,కొంగల తిరుపతిరెడ్డి, బోరిగాం వెంకటేష్, పల్లె నర్సింగ్, కనకం రవి, యూత్ విద్యార్థి సోషల్ నాయకులు బట్టు రాజ్ కుమార్, తోట సురేందర్, ఎలుపుల కిరణ్ సీపెల్లి సాగర్, బెల్లం అశోక్, దాసరి నవీన్, బెల్లం అరుణ్, రవి వర్మ, మటన్ శేఖర్, మొగురం శ్రీనివాస్, రాకేశ్, బన్నీ, సన్నీ నాయకులు,

ఉప ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 05 : తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ధర్మపురి పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ ఒక ప్రకటనలో కోరారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి పర్యటిస్తారని తెలిపారు. ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు హైదరాబాద్ నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి రాత్రి 07 గంటల 30 నిమిషాలకు ధర్మపురి చేరుకుంటారని మంత్రి తెలిపారు. ధర్మపురిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి గార్డెన్స్ లో నిర్వహించే సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పాల్గొంటారని మంత్రి వివరించారు. ఆదివారం రాత్రి ధర్మపురిలో బస చేసి సోమవారం తెల్లవారు జామున 02 గంటల 30 నిముషాలకు ధర్మపురిలో రూ.10 కోట్లతో ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునర్ నిర్మాణ పనులను భట్టి విక్రమార్క ప్రారంభిస్తారని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఉగ్ర నరసింహస్వామి ఆలయ పునర్ నిర్మాణ పూజ అనంతరం ఉప ముఖ్యమంత్రి గారు సోమవారం ఉదయం 05 గంటల 30 నిముషాలకు తిరిగి హైదరాబాద్ బయలుదేరుతారని మంత్రి తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పర్యటనను ధర్మపురి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు.

ముసాయిదా ఓటరు జాబితా లోని ఓటర్లందరూ తుది జాబితా లో వుండే లక్ష్యంగా చర్యలు : జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

1,75,858 మంది ఓటర్లకు ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారుల ద్వారా నోటీసులు

ఎస్ఐఆర్ ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం

ఖమ్మం, సెప్టెంబర్ 5 : (తెలంగాణ కెరటం)ముసాయిదా ఓటర్ల జాబితా లో ఉన్న ఓటర్లందరూ తమ ఓటు హక్కు పొందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. జిల్లా కలెక్టర్, ఇఆర్ఓ లతో కలిసి శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ ప్రక్రియ, నోటీసుల జారీలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముసాయిదా ఓటర్ల జాబితాలో గుర్తించిన అనామలీస్, మ్యాపింగ్ లేని ఓటర్ల వివరాలు, క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ, పరిష్కార ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 17న ఎస్ఐఆర్ ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేసినట్లు, మ్యాపింగ్ లేని, అనామలీస్ ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 10,85,927 మంది ఓటర్లతో ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలైందని, ఇందులో 1,75,858 మంది మ్యాపింగ్ కాని, అనామలీస్ ఓటర్లకు నోటీసులు జారీచేయనుండగా, ఇప్పటివరకు 1,75,841 నోటీసులు జనరేట్ చేసి, 1,32,817 మందికి నోటీసులు అందజేశామన్నారు. నోటీసుల ప్రకారం 14,680 మంది ఓటర్ల హియరింగ్ ప్రక్రియ పూర్తిచేశామన్నారు. నోటీసులు అందుకున్న ఓటర్లు తమ పుట్టిన తేదీ ఆధారంగా భారత ఎన్నికల సంఘం సూచించిన పత్రాల్లో సంబంధిత పత్రాలను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. పేర్ల అసంబద్ధత వున్న వారు ధృవీకరణలు సమర్పించకున్న, సంబంధిత బూత్ లెవల్ అధికారులు పంచనామా చేసి ధృవీకరిస్తారన్నారు. ప్రస్తుతం కూడా అర్హులైన వారు కొత్త ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. 2026 అక్టోబరు 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు, ఏ శాసనసభ నియోజక వర్గంలోనూ ఓటరుగా నమోదు కాకపోతే ఫారమ్-6 ద్వారా తాజా ఫోటో, వయస్సు ధృవీకరణ పత్రం, డిక్లరేషన్ తదితరాలను జతచేసి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా తుది ఓటర్ల జాబితాను అక్టోబర్ 19, 2026న ప్రచురించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పరిధిలోని ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా తుది జాబితాలో నమోదు అయ్యేలా సహకరించాలని సూచించారు. ఎస్ఐఆర్‌కు సంబంధించిన వివరాల కోసం బూత్ స్థాయి అధికారి, సహాయ ఎన్నికల నమోదు అధికారి, ఎన్నికల నమోదు అధికారులను సంప్రదించవచ్చని, అలాగే టోల్‌ఫ్రీ 1950కు ఫోన్ చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎస్డిసి సదానందం, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, డిటి అన్సారీ, బీ.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధి ఎం.రమేష్, బీజేపీ ప్రతినిధి వి.రాజేష్, సిపిఐ(ఎం) ప్రతినిధి డి.తిరుపతి రావు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ.గోపాల రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సేవలు అభినందనీయం : జమాత్ ఇస్లామీ హింద్ మహిళా విభాగం

ఖమ్మం, సెప్టెంబర్ 5(తెలంగాణ కెరటం): ఉపాధ్యాయుల సేవలను, వారి త్యాగాలను స్మరించుకుంటూ శనివారం టీచర్స్ డే సందర్భంగా జమాత్ ఇస్లామీ హింద్ ఖమ్మం నార్త్ ఆధ్వర్యంలో మహిళా విభాగం పలు పాఠశాలలను సందర్శించి, ఉపాధ్యాయులకు పుష్పగుచ్ఛాలు, బహుమతులు అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల, సెంచరీ స్కూల్, సిటిజన్ స్కూల్, బల్లేపల్లి ప్రభుత్వ పాఠశాల, ఖానాపురం ప్రభుత్వ పాఠశాల, ఇంద్రానగర్ ప్రభుత్వ పాఠశాల తదితర పాఠశాలలను మహిళా విభాగం ప్రతినిధులు సందర్శించారు. ఈ సందర్భంగా మహిళా విభాగం ప్రతినిధులు మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనదని పేర్కొన్నారు. విద్యార్థులకు కేవలం విద్యను అందించడమే కాకుండా, వారిలో క్రమశిక్షణ, విలువలు, బాధ్యతాయుతమైన పౌరసత్వ భావనలను పెంపొందించడంలో ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం నార్త్ అధ్యక్షురాలు హుసైన్బీ , సబీహా, హఫీజా, తన్వీర్, తబస్సుమ్, సీమా, సాజిదా, ఆఫియా, ఫాతిమా, జబీన్ పాల్గొన్నారు.

గురువుల సేవలకు ఘన సత్కారం

వట్టిపల్లిలో ఘనంగా గురుపూజోత్సవం.. 15 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



తెలంగాణ కెరటం సెప్టెంబర్ 5సంగారెడ్డి జిల్లావట్టిపల్లి, మండల్ భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకుని వట్టిపల్లి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శుక్రవారం గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల విద్యాధికారి రంజిత్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎంపీపీడీవో ఎస్ఏఎల్ తరుణ్, తహసీల్దార్ జంగేశ్వర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మండల పరిధిలో విద్యారంగంలో విశిష్ట సేవలందించిన 15 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి, జ్ఞాపిక, ప్రశంసాపత్రాలను అందజేసి వారి సేవలను అభినందించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి రంజిత్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు చిరస్మరణీయమని, విద్యార్థుల్లో నైతిక విలువలు, క్రమశిక్షణతో పాటు విద్యా నైపుణ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని సూచించారు.ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానం పొందిన వారిలో బాబురావు, సుకన్య, శ్రీలత, నాగయ్య, కవిత, సుధాకర్, ఆంజనేయులు, శైలు, అరుణ, అనిల్, కార్తీక్, నాగరాజు, బిక్షపతి, పరమేష్, సుజాత ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed Published & Owned by KUKKLA RAJU, Printed at: VARNITHA PRINTING PRESS, 3-22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL KAMAREDDY DISTRICT 503144. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE,RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR& MANAGING DIRECTOR KUKKLA RAJU. RNI NO TELTEL/2022/82307 Cell: 9032191112 Email: telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net